



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

అన్నమయ్య

బుధవారం | 9 జులై 2025

పేజీలు 8


## సీఎం ముందుచూపుతోనే అభివృద్ధి

**-ప్రతి ఇంటికి సంక్షేమం,, -ప్రతి గ్రామానికి అభివృద్ధి**

**-చమర్తి జగన్మోహన్ రాజు**



**సుండుపల్లె,మేజర్ న్యూస్:** సీఎం ముందు చూపుతోని అభివృద్ధి సాధ్యమని టిడిపి పార్లమెంటు అధ్యక్షుడు జగన్మోహన్ రాజు తెలిపారు. మంగళవారం సుడపల్లి మండల కేంద్రంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో రాష్ట్ర ప్రజలకు అందించిన పథకాలను వివరించారు. 164 స్థానాలతో అఖండ మెజారిటీని అందించిన రాష్ట్ర ప్రజల రుణం తీర్చుకునేందుకు ముఖ్యమంత్రి కష్టపడుతున్నారని వివరించారు. వైసీపీ నాయకుల తప్పుడు, అసత్య ప్రచారాలను నమ్మకూడదని అన్నారు. ఐదు సంవత్సరాలు ఇంటి నుండి బయటకు రాని జగన్మోహన్ రెడ్డి కుటుంబాలను రోడ్డుమీదికి వచ్చి ప్రజల ప్రాణాలు తీస్తున్నారని వివరించారు. అలాంటి వ్యక్తి రోడ్లపైకి రావడం ప్రజలకు మంచిది కాదన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా తల్లికి వందనం, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, పెన్షన్ పెంపు, మరో వారం రోజులు రైతులకు రైతు భరోసా అందివ్వడం, ఉచిత గ్యాస్ తో పాటు వచ్చే నెలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నారని అన్నారు. ఇచ్చిన పథకాలన్నీ ప్రజలకు అందిస్తూ... మరోవైపు గత ప్రభుత్వం అడ్డుకున్న అభివృద్ధిని అందుకు నడిపిస్తున్నారని అన్నారు.ఈ విషయాన్ని ప్రజలు, నిరుద్యోగులు, విద్యావంతులు, కార్మికులు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్ప, గ్రామ అధ్యక్షుడు సుబ్బరామయ్య, శివరాం, ప్రసాద్ రాజు, మోహన్ బాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కులం అవినీతి అధికారులకు కవచమా?




**-ప్రతి పనికి ఒక రేటు,,,**

**-ఆన్లైన్ పేమెంట్లతోనే ఖజానా సపరేటు,,,**

**-అంతా తెలిసిన మన కులపోడే అంటూ అధికారులు వెనకేసుకొస్తున్నారా?**

2 లో

ప్రస్తుతం ఎక్కడ చూసినా కులం కార్డు బాగానే పనిచేస్తుంది. అదేదో సోషల్ మీడియాలో చెప్పినట్లు మన కులపోడే అనే డైలాగుల అచ్చు గుద్దినట్లు కుల పిచ్చితో సమాజం ఎలా కుళ్ళిపోతుందా కొందరు హాస్యంగా, మరికొందరు వెటకారంగా తెలియజేస్తూనే ఉన్నారు. అయితే సమాజాన్ని అటు ఉంచితే ప్రజలకు సేవ చేయాల్సిన కొందరు అధికారులకు కూడా మన కులపోడే అని చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో కొన్ని మండలాలలో మండల స్థాయి అధికారులు ఇష్టారాజ్యంగా రెచ్చిపోతున్నారు. ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలోని ఒక మండలంలో కులం కవచంగా మారి ఆ అధికారికి బాగానే లాభాలు తెచ్చిపెడుతుంది.

# ఇన్‌చార్జ్ ఎవరికీ ఇచ్చినా ఓకే...

**-మా మద్దతు వారికే - మా సేవలు ఎప్పటికీ తెలుగుదేశం పార్టీకే**

**-బలిజలకు సముచిత గౌరవ ఇవ్వాలన్నదే మా డిమాండ్**





## భారీ కణితను తొలగించిన ప్రభుత్వ వైద్యులు

2 లో

**-వైద్య బృందంపై ప్రశంసలజల్లు**

**-గతంలో కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక అరుదైన శస్త్ర చికిత్సలు**

**-కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు**

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదానం



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ : లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు హైదరాబాద్ నివాసి సురేష్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా రోసిరెడ్డి ఆర్థిక సహాయంతో చిత్తూరు రోడ్డు మార్గంలోని గుడిసెలలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పి.శ్యామ్ తెలిపారు. అనంతరం దాత రోసిరెడ్డి మాట్లాడుతూ ఈ రోజు నా కుమారుడు సురేష్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా నా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే చిత్తూరు రోడ్డు మార్గాన గుడిసెలలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ పి ఎస్ హరినాథ్ రెడ్డి,రీజనల్ ఛైర్మన్ లయన్ షేక్ మహమ్మద్, ఉపాధ్యక్షుడు లయన్ వి.హరీష్ చంద్ర,మాజీ అధ్యక్షుడు లయన్ శివారెడ్డి,కార్యదర్శి లయన్ షేక్ ఇందాద్ అహమ్మద్,దాత కుటుంబ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఆపరేషన్ సేఫ్ క్యాంపస్



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఉత్తర్వుల మేరకు, కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ సూచనలతో అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ లో భాగంగా మంగళవారం నాడు జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని పాఠశాలలు, కళాశాలలకు 100 గజాల సమీప దూరంలో ఉన్న షాపులు, దుకాణాలలో పొగాకు ఉత్పత్తులు, గుట్కా నిల్వలు మరియు ఇతర నిషేధిత మత్తు పదార్థాల అమ్మ కాలపై, స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రతి దుకాణంలో క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. అనుమతులకు వ్యతిరేకంగా విక్రయాలు నిర్వహిస్తే పొగాకు ఉత్పత్తులు, గుట్కా నిల్వలను కొట్పా యాక్ట్ ప్రకారం సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ ఈ సోదాలు నిరంతరం కొనసాగుతాయని, యువతను పాడు చేసే మత్తు పదార్థాలు, పొగాకు ఉత్పత్తుల నిల్వలు కలిగి ఉన్న, అక్రమంగా వాటిని విక్రయాలు జరిపిన ఏ మాత్రం ఉపేక్షించేది లేదని, అటువంటి షాపు యజమానులపై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో జిల్లా సబ్ డివిజన్ డిఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, ఈగల్ టీం అధికారులు, ఇతర పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం ముందుచూపుతోనే అభివృద్ధి



సుండుపల్లె మేజర్ న్యూస్: సీఎం ముందు చూపుతోని అభివృద్ధి సాధ్యమని టిడిపి పార్లమెంటు అధ్యక్షుడు జగన్మోహన్ రాజు తెలిపారు. మంగళవారం సుడపల్లి మండల కేంద్రంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో రాష్ట్ర ప్రజలకు అందించిన పథకాలను వివరించారు. 164 స్థానాలతో అఖండ మెజారిటీని అందించిన రాష్ట్ర ప్రజల రుణం తీర్చుకునేందుకు ముఖ్యమంత్రి కష్టపడుతున్నారని వివరించారు. వైసీపీ నాయకుల తప్పుడు, అసత్య ప్రచారాలను నమ్మకూడదని అన్నారు. ఐదు సంవత్సరాలు ఇంటి నుండి బయటకు రాని జగన్మోహన్ రెడ్డి కుటుంబాలను రోడ్డుమీదికి వచ్చి ప్రజల ప్రాణాలు తీస్తున్నారని వివరించారు. అలాంటి వ్యక్తి రోడ్లపైకి రావడం ప్రజలకు మంచిది కాదన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా తల్లికి వందనం, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, పెన్షన్ పెంపు, మరో వారం రోజులు రైతులకు రైతు భరోసా అందివ్వడం, ఉచిత గ్యాస్ తో పాటు వచ్చే నెలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నారని అన్నారు. ఇచ్చిన పథకాలన్నీ ప్రజలకు అందిస్తూ... మరోవైపు గత ప్రభుత్వం అడ్డుకున్న అభివృద్ధిని అందుకు నడిపిస్తున్నారని అన్నారు.ఈ విషయాన్ని ప్రజలు, నిరుద్యోగులు, విద్యావంతులు, కార్మికులు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్ప, గ్రామ అధ్యక్షుడు సుబ్బరామయ్య, శివరాం, ప్రసాద్ రాజు, మోహన్ బాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు

## పిజిఆర్ఎస్‌పై వెంటనే పరిష్కారం

నందలూరు మేజర్ న్యూస్: మండలం లోని నాగిరెడ్డి పల్లి మేజర్ పంచాయతీ పరిధిలో గల అరవపల్లి క్రీడా మైదానం ప్రక్కన నివాసం ఉంటున్న కె.లక్ష్మి నరసమ్మ సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ వద్ద పి జి ఆర్ ఎస్ పై తన ఇంటి స్థలం గురించి వివరించిన వెంటనే జిల్లా కలెక్టర్ సమస్యను పరిష్కరించాలని మండల తహసీల్దార్ కు ఆదేశాలు జారీ చేశారు. అదే విషయం మంగళ వారం ఆమె మండల తహసీల్దార్‌ను కలిసింది. వెంటనే స్పందించిన తహసిల్దార్ నేను రెండు రోజుల్లో స్థలం పరిశీలించి రెవిన్యూ అధికారి మరియు వీఆర్వో, సర్వేయర్ తో కలిసి వచ్చి చూస్తాం అని చెప్పారు. ఈ సమస్య చాలా కాలం నుండి అధికారులు పెండింగ్ లో పెట్టారని మీరా అయిన నాకు న్యాయం చేయాలి అని లక్ష్మి నరసమ్మ తహసిల్దార్ కు కోరారు.



## ఇన్‌చార్జ్ ఎవరికీ ఇచ్చినా ఒకే

రాజంపేట,మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా రాజంపేటలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. రాయలసీమ బలిజల జేఏసీ కన్వీనర్ ఆధ్వర్యంలో పద్మప్రియ కళ్యాణ మండపంలో జరిగిన బలిజల ఐక్య సమావేశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గతంలో వీరిలో కొందరు బలిజలు ఆర్ అండ్ బి భవనంలో మరియు తోట కళ్యాణమండపంలో సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంతో బలిజకులస్తుల్లో ఒక పరిపూర్ణ నిర్ధారణకు వచ్చినట్టు అనుకుంటు న్నారు. ఈ సమావేశంలో కొత్తపల్లి మురళి మాట్లాడుతూ, రాజంపేట తెలుగుదేశం పార్టీకి ఇంచార్జ్ ఎవరైనా సరే, బలిజలందరం వారికి పూర్తి మద్దతు ఇస్తామని, తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడతామని స్పష్టం చేశారు. అయితే, తమను గుర్తించి కార్పొరేషన్లలో డైరెక్టర్ పదవులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. బలిజలందరి సేవలు తెలుగుదేశం పార్టీకే అని ఆయన నొక్కిచెప్పారు. అలాగే నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో బలిజలకు సంస్థాగతంగా గౌరవప్రదమైన పదవులు కేటాయించాలని వారు కోరారు. 40 ఏళ్లుగా టిడిపి తోనే ఉన్నామని, భవిష్యత్తులో కూడా రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జిగా ఎవరికి ఇచ్చినా, వారి ఆధ్వర్యంలో తామ పార్టీకే పని చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బండారు బాలయ్య, పలుకూరి దత్తాత్రేయులు, రెడ్డయ్య, వెంకటరమణ, పోకల రెడ్డయ్య, వెంకటరమణ, సిద్ధ నాగయ్య, వెంకటయ్య, మొదుగుల నరసింహులు, రాజేంద్ర, రవి, నాగరాజా, వెంకటసుబ్బయ్య, మామిళ్ళ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారీ కణితను తొలగించిన ప్రభుత్వ వైద్యులు

రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం నాడు సీనియర్ సివిల్ సర్జన్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ ఆధ్వర్యంలో భారీ కణితను తొలగించారు. వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీ సత్యసాయి జిల్లా నంబులపూలికుంటకు చెందిన లక్ష్మన్నకు గత 40 సంవత్సరాలుగా వీపువెనుక భాగంలో భారీ గుమ్మడికాయ ఆకారం లో కణిత పెరిగిపోయింది. ఈ కణితను తొలగించేందుకు పలు ఆసుపత్రులు తిరిగినా ఫలితం లేదు. చివరగా రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి రావడంతో సీనియర్ సివిల్ సర్జన్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ పరిశీలించి వైద్యులతో చర్చించి ఆపరేషన్ చేసి కణిత తొలగించేందుకు చర్యలు చేపట్టారు. మంగళవారం నాడు సీనియర్ సివిల్ సర్జన్ డాక్టర్ లక్ష్మీ ప్రసాదో పాటు అనస్థీషియా వైద్యులు డాక్టర్ వెంకట శివ, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ అజాజ్, స్టాఫ్ నర్సు సుప్రియ తదితరులు సుమారు 2 గంటల పాటు శ్రమించి ఆపరేషన్ విజయవంతం చేసి సుమారు 3 కేజీల కణితను తొలగించారు. ఆపరేషన్ అనంతరం రోగి లక్ష్మన్న ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు చెప్పారు.

**గతంలో ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు విజయవంతం...**

రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక అరుదైన శస్త్ర చికిత్సలు సీనియర్ సివిల్ సర్జన్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించి రోగుల, ప్రజల మన్ననలు పొందారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్సలు నిర్వహించారు. గతంలో అన్నమయ్య జిల్లా కలకడ చెందిన జమాల్ బాష గత 7 సంవత్సరాల నుంచి కాలుకు రక్త ప్రసరణ జరగక చాలా ఇబ్బందులు పడుతూ రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి రావడంతో సీనియర్ సివిల్ సర్జన్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ జమాల్ బాషను పరీక్షించి కాలు తీసివేయాలని రోగి బంధువులకు వివరించారు. బంధువుల అనుమతి మేరకు ఆపరేషన్ విజయవంతం చేశారు. అప్పట్లో రోగి బంధువులు డాక్టర్ల బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం నూలివీడుకు చెందిన శృతి రెండవ కాన్పు కోసం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి రావడం జరిగింది. సాధారణ కాన్పు అనంతరం గైనకాలజిస్టు డాక్టర్ జీనత్ బేగం మరొక సమస్యను గుర్తించి సీనియర్ సివిల్ సర్జన్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లడంతో పేషంట్ ను పరీక్షించి ఆపరేషన్ విజయవంతం చేశారు. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక వందర్లు జరిగాయని చెప్పవచ్చును. కానీ రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రం ఎక్కడ పడితే అక్కడ ఆటోలు, బయటి వాహనాలు నిలపడంతో రోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని చాలా పత్రికలలో కథనాలు ప్రచురించిన కూడా ఆసుపత్రి పాలన అధికారికి చీమ కుట్టినట్లుకూడా లేదు.

వైద్య బృందంపై ప్రశంసలు...

రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో భారీ కణితను తొలగించిన సీనియర్ సివిల్ సర్జన్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ వైద్య బృందం డాక్టర్ వెంకట శివ, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ అజాజ్, స్టాఫ్ నర్సు సుప్రియలను రోగి బంధువులు కృతజ్ఞతలు తెలిపారు. రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలోని సీనియర్ సివిల్ సర్జన్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ శస్త్ర చికిత్సలు చేయడంలో నిష్ణాతులు. ఈ విధంగా రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్సలు చేయడం వల్ల ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెరుగు తుంది. భారీ కణితను తొలగించిన డాక్టర్ల ను పలువురు అభినందించారు. ముఖ్యంగా రోగి బంధువులు డాక్టర్లపై ప్రశంసల జల్లు కురిపించి ఆనందం వ్యక్తం చేశారు.

## కులం అవినీతి అధికారులకు కవచమా?

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: క్యాస్ట్‌ను నమ్ముకోవడం కంటే వేస్ట్‌ను నమ్ముకోవడం మంచిదని గతంలో చాలామంది చెప్పారు. అయితే ప్రస్తుతం ఆ క్యాస్ట్ అడ్డం పెట్టుకొని కొందరు అధికారులు ఉన్నతాధికారులను బుట్టలో వేసుకొని బాగానే క్యాష్ చేసుకుంటు న్నారు. అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలోని ఒక మండలంలో మండలస్థాయి అధికారి ఒకరు బహిరంగంగానే ఆన్లైన్‌పేమెంట్‌లతో అదరగొడుతున్నారు. ప్రతి పనికి ఒక రేటు నిర్ణయించి, పలకాలంటే 10 తక్కువ కాకుండా సమర్పించుకోవాలని హుకుం జారీ చేసి మరి ఎవరు డబ్బులు ఇస్తే వారికే అభయహస్తం ఇస్తున్నారని జోరుగా ఆరోపణ వినిపిస్తున్నాయి. మరి ఈయన గారికి లీలలు ఉన్నతాధికారులకు తెలిసిన మన కులపోడేలే ఎందుకు చర్యలు తీసుకోవాలి అనే ఉద్దేశంలో ఉన్నట్లు పలువురు ఆరోపణలు గుప్పిస్తున్నారు. అయితే సమాజంలో అత్యంత కీలకమైన విభాగంలో అధికారులు ఇలా కులానికి కట్టుబడి ఉంటే మాత్రం ప్రజల భవిష్యత్తు మాత్రం అంధకారమే అవుతుందని పలువురు హెచ్చరిస్తున్నారు. ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయాల్సిన అధికారులు తమ కులానికి సంబంధించిన ఉన్నతాధికారులను ప్రసన్నం చేసుకుంటూ వసూల్ రాజాల తయారైపోయి ప్రజలను పీక్కుతింటున్నారని, మరి అలాంటి అధికారుల వేధింపులు తట్టుకోలేక చాలామంది ఇప్పటికే అనేక ఇబ్బందులు పడుతున్నారని, మరి ఆయన గారి వసూళ్లు చూస్తుంటే బాహుబలి వసూళ్లను మించిపోయేలా ఉందని పలువురు తెలియజేస్తున్నారు.

**ఫోన్ పే కొట్టినోడిదే న్యాయం,,**

ఫోన్ పే కొట్టిన వాడిదే న్యాయం, కొట్టని వాడిది అన్యాయం, ఎవరెవరు ఎక్కువ ఇస్తే వారికే పని చేస్తాం, డబ్బు లేని వారు మా ఆఫీస్ తొక్కే అర్హత లేదంటూ డైరెక్ట్ గా సదరు అధికారే తన సహచర ఉద్యోగులను అడ్డం పెట్టుకొని ఆన్లైన్ ద్వారా రోజు ఒక టార్గెట్ పెట్టుకొని వసూలు చేస్తుంటే మరి ప్రజలను బ్రిటిష్ పాలకులు లాగ పీక్కు తింటున్న సదరు అధికారుల విషయం ఉన్నతాధికారులకు తెలుసా లేక తెలియదా, ఒకవేళ తెలిసినా మన వాడే అని చోద్యం చూస్తున్నారా, లేక ఉన్నతాధికారులే ఇలాంటి క్రింది స్థాయి అధికారులను ప్రోత్సహిస్తున్నారా అర్థం కాని పరిస్థితి దాపురించిందని పలువురు ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు ఆ అధికారి దగ్గరికి వెళ్లాలంటేనే జేబులు తడుపుకుంటూ ముందుగానే ఫోన్ పే లోను గుగుల్ పే లోను డబ్బులు ఉన్నాయా లేదా అని చెక్ చేసుకుని మరి కార్యాలయం లోపలికి వెళ్తున్నారంటే మరి పరిస్థితి ఏంటో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. మరి కొంతమంది కులం కవచంగా వాడుతూ ప్రజలను దోచుకుతింటుంటే మరినష్టపోయే ప్రజలలో కూడా అలాంటి కులానికి సంబంధించిన వారు కూడా ఉంటారు కదా, కానీ దోచుకునే దానికి, వాటిని దాచుకునే దానికి, వాటాలు పంచుకునే దానికి, ఏ ఇబ్బందుల్లో లేకుండా కులం కార్డుతో అభయహస్తం ఇచ్చేందుకు మాత్రమే కొందరు అధికారులు ఇలా వ్యవహరిస్తున్నారని, ఇప్పటికే అన్నమయ్య జిల్లాలో ఇలాంటి సంఘటనలు చాలానే చోటుచేసుకుంటు న్నాయని పలువురు ఆవదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజలకు సేవ చేసే అధికారులు తప్పు చేస్తే కులాన్ని చూసి వదిలేయకుండా ప్రజలకు న్యాయంచేయాలని పలువురు కోరుతున్నారు.

## కూటమి పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి : దాసరిపల్లి జయచంద్రరెడ్డి

కురబలకోట, మేజర్ న్యూస్:కురబలకోట మండలం తెట్టు గ్రామం తెట్టు, మద్యాంవారిపల్లె ,శ్రీరాములపల్లిలో తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ జెండా ఆవిష్కరణ చేసిన ఇన్చార్జి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి అనంతరం డోర్ టు డోర్ కార్యక్రమంలో దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సుపరిపాలనలో తొలి అడుగు" పేరిట ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని కరపత్రాలతో ఇంటింటికి వెళ్లి జనం బాట పట్టి.. ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు.సమస్యలనూ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ పథకాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీడ్ మల్లికార్జున నాయుడు, తుమ్మచెట్లపల్లి సూరి, కామకోటి ప్రసాద్ రావు, మేజారి తిమ్మారాయుడు ,తెట్టు గ్రామ కమిటీ అధ్యక్షులు సుధాకర్ నాయుడు, నామ్ సీన అన్నసిద్దుల శివా రెడ్డి,కొళ్ల శివ రెడ్డి, మేజారి సదాశివ, జొళ్ళ వెంకటేష్, కనుగొండ వెంకటరమణ రెడ్డి,మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు గుడ్ల గంగిరెడ్డి, సిద్దల హరిప్రసాద్ రెడ్డి, రమేష్, టీ.శ్రీనివాసులు,నరసింహులు,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేఅండర్ బ్రిడ్జి పనులను పరిశీలించిన బిజెపి మాజీ మండలధ్యక్షుడు బాలసుబ్రమణ్యం



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు మండలం బుడుగుంట పల్లి వద్ద నిర్మిస్తున్న రైల్వే అండర్ బ్రిడ్జి పనులను పరిశీలించిన రైల్వేకోడూరు బిజెపి మాజీ మండలధ్యక్షులు మరియు ఎస్ సిసి రైల్వే శెట్టిగుంట మెంబర్ బాలసుబ్రమన్యం .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి వైసీపీ ఎమ్మెల్యేగా కొనసాగిన మాజీ ఎమ్మెల్యే కనీసం 20 సార్లు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు కానీ పనులు సాగలేదు కానీ ఈ పనులను కేంద్ర ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో ఎంతో అభివృద్ధి పరంగా రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మాణాలు చేపట్టింది. ఇందులో భాగంగా రైల్వే కోడూరు రైల్వే అండర్ బ్రిడ్జ్ పనులు ముగింపు దశకు చేరుకున్నాయి త్వరలోనే ఈ ప్రాజెక్టు పూర్తయిపోయి ప్రజలకు అందుబాటులోకి రానుంది 20 గ్రామాల ప్రజలు కష్టాలు తీరనున్నాయి అని బాలసుబ్రమణ్యం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రైల్వే కోడూరు నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ సాయి ఆచారి, టీడీపీ తెలుగు యువత మాజీ జిల్లా సెక్రటరీ నగిరిపాటి సంతోష్ కుమార్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమికి మడికయ్యల శివాలయంలో విశేష పూజలు

**- ఆలయ ప్రధాన అర్చకులు టి.విశ్వేశ్వర ప్రసాద్ వెల్లడి**





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఈనెల 10వ తేదీ అనగా (గురువారం) గురుపౌర్ణమిని పురస్కరించుకొని పట్టణంలోని అతి పురాతనమైన మడికయ్యల శివాలయంలో విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు విశ్వేశ్వర ప్రసాద్ వెల్లడించారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ గురుపౌర్ణమి రోజున ప్రధానంగా శ్రీ దక్షిణామూర్తి స్వామివారికి విశేషపూజలు,అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.గురుపౌర్ణమి రోజున శ్రీ దక్షిణామూర్తి స్వామి,దత్తాత్రేయుడు,వ్యాస మహర్షి లేదా ఏదైనా పీఠాధిపతులను సందర్శించి పూజచేయడం శాస్త్రప్రామాణికంగా ఉన్నదని గుర్తు చేశారు.గురుపౌర్ణమి రోజున జరిగే పూజల్లో భక్తులు పాల్గొంటే ఎంతో పుణ్యం లభిస్తుందని ఆయన తెలిపారు.కావున ఈనెల 10వ తేదీన భక్తులు,పట్టణ ప్రజలు ఈ గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొని తీర్థ,ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు 9440133664 అనే మొబైల్ నెంబరును సంప్రదించాలని కోరారు.

## ఐవిఆర్ఎస్ స్వయం సంచాలక టెలిఫోన్ వ్యవస్థపై అవగాహన



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట గ్రామపంచాయతీ పెద్దకొత్తపల్లి గ్రామం హరిజనవాడ యందు . చెత్త సేకరణలో భాగంగా టెలిఫోన్ సంచాలక వ్యవస్థపై పెద్దకొత్తపల్లి హరిజనవాడ ప్రజలకు గవర్నమెంట్ నుంచి వచ్చిన కాల్స్ సంజాయిషగా గ్రామపంచాయతీ చెత్త సేకరణచేసినట్లయితే ఒకటి నొక్కమని ప్రజలందరికీ అవగాహన కల్పించడం ప్రజలందరూ కూడా పరిశుభ్రత పాటించాలని మీ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేసినారు. ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ 15 రోజులకు ఒకసారి శుభ్రం చేసి ప్రతిరోజు క్లోరినేషన్ చేయవలసిందిగా తెలియజేసినారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్ పారిశుధ్య కార్మికులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆదర్శ రైతు కంభంవాసుదేవ రెడ్డి అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు

**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు మండలం దుడ్డిపల్లి గ్రామం పెద్దిరెడ్డి గారి పల్లి కి చెందిన ఆదర్శ రైతు కంభం వాసుదేవ రెడ్డి అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య వారి స్వగ్రామంలో మంగళవారం జరిగాయి. రెండు రోజుల మునుపు సదుం రోడ్డులో పెట్రోల్ బంక్ వద్ద ఉన్న అతని మామిడి తోట నుండి తన ద్విచక్ర వాహనంలో ఇంటికి వెళుతుండగా వెనుక నుండి ద్విచక్ర వాహనం ఢీకొనడంతో కిందపడి తలకు బలమైన గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం వేలూరు ఆసుపత్రికి తీసుకెళ్లారు. సోమవారం సాయంత్రం వాసుదేవ రెడ్డి చికిత్స పొందుతూ మృతి చెందారు. కాగా ఇతను పీలేరు మండలం ఆదర్శ రైతుగా ఉన్నారు. ఇతనికి ఉన్న భూములలో పశువుల పేడ వండర్ మట్టి వేసి సేంద్రియ ఎరువును తయారుచేసి



వ్యవసాయం చేసేవారు అందరి రైతుల కంటే ప్రకృతి వ్యవసాయం ద్వారా అత్యధిక దిగుబడి వచ్చే లాగా వ్యవసాయం చేసేవారు. ఇతని సతీమణి గతంలో దొడ్డిపల్లి సర్పంచిగా ఉన్నప్పుడు ఆ గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశారు. ఈ అంత్యక్రియలకు మాజీ మంత్రి పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పీలేరు మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి, జి శ్రీనాథ్ రెడ్డి, ఎంపీపీ కంభం సతీష్ రెడ్డి, రొంపిచర్ల జడ్పిటిసి ఈశ్వర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## ఎన్.ఎస్.యూ.ఐ ఆధ్వర్యంలో ఘనంగా వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి జయంతి

**- సంక్షేమ విప్లవ పితామహుడు డాక్టర్.వైయస్.రాజశేఖర్ రెడ్డి**

**- ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ**





**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా, పీలేరు డాక్టర్.వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకొని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ ఆధ్వర్యంలో మంగళవారం పీలేరు పట్టణంలోని అంబేద్కర్ కూడలినందు వై.ఎస్.ఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘననివాళు లర్పించారు. వైయస్ఆర్ అమరహే అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ మాట్లాడుతూ దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్.రాజశేఖర్ రెడ్డి పరిపాలన రాష్ట్ర ప్రజల పాలిట స్వర్ణ యుగంలా నడిచిందని అన్నారు. అదేవిధంగా పేదలకు నివాసానికి ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్య శ్రీ, 108, 104, ఫీజురీయింబర్స్మెంట్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, పావలా వడ్డీకే రుణాలు, జలయజ్ఞం తదితర పథకాల అమలు చేసిన గొప్ప వ్యక్తి వైయస్.రాజశేఖర రెడ్డి అని కొనియాడారు. తన పాదయాత్రతో 2004లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి దిగ్విజయంగా పాలన సాగించి మళ్లీ 2009లో రెండవ సారి కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకొచ్చి మళ్ళీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు సీఎం అయ్యారని గుర్తు చేసుకొన్నారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా, నాలుగు సార్లు పార్లమెంటు సభ్యులుగా గెలిచి అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఆయన తన తుది శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన వ్యక్తి అని తెలిపారు. రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రిని చేయడమే ఆయన ఆయన కోరికని అనేకమార్లు తెలపడం మనందరికీ విదితమేనని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి యూసఫ్, ఎన్.ఎస్.యూ.ఐ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుండుపల్లి లో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



**సుండుపల్లె మేజర్ న్యూస్:** సుండుపల్లి లో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి. కేకులు కత్తిరించి.సుండుపల్లి లో పెద్ద ఎత్తున నిర్వహించారు. బీసీలకు ఎస్సీ ఎస్టీలకు మైనార్టీలకు పెద్దపీట వేసిన నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడు ఆయనను ఈరోజు పెద్ద ఎత్తున జోహార్ రాజన్న అని పెద్ద ఎత్తున పలుకుతూ ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షుడు రామస్వామి రెడ్డి. జడ్పిటిసి ఇస్మాయిల్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెహమాన్ ఖాన్. వైయస్సార్ టి యు సి రాష్ట్ర అధ్యక్షుడు బెల్లం సంజీవరెడ్డి. పలువురు నాయకులు పాల్గొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించి ఎన్నో ప్రాజెక్టు కట్టి రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన నాయకుడు డాక్టర్ వైయస్సార్ విద్యార్థులకైతేనేమి రైతులకైతేనేమి కర్షకులు కైతేనేమి కార్మికులకైతేనేమి వ్యాపారులకైతేనేమి ప్రతి ఒక్క సామాజిక వర్గానికి ప్రతి ప్రాంతానికి అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లిన నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వారిని స్మరించుకుంటూ ఈరోజు. జయంతి వేడుకలు జరుపుకోవడం రాష్ట్ర ప్రజలకు ఎంతో ఆనందం. కానీ ఒక తీరని లోటు మిగిలిపోయినది బాధపడుతున్నారూ ఆరోగ్యశ్రీ 108 104 సృష్టించి ఎంతోమందికి ప్రాణం పోసిన దైవం ఫిజ్ రీమెంట్ ఇచ్చిన విద్యాదాత జలయజ్ఞ ప్రదాత పేదలకు సొంతింటి కలలు నిజం చేసిన నాయకుడు ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించి నాయకుడంటే ప్రజాసేవకుడని అర్థం చెప్పిన సైనికుడు శత్రువు సైతం మెచ్చుకునేలా పరిపాలన సాగించిన ప్రజా బంధువులి రైతులకు ఉచిత విద్యుత్ రుణమాఫీ కల్పించి వ్యవసాయం అంటే దండగ కాదు పండగా చేసి చూపించిన రైతును రాజు చేసిన మారాజు రాజన్న పరిపాలనకు కొత్త అర్థం చెప్పిన రారాజు రాజన్న రాష్ట్ర ప్రజల గుండెల్లో ఇప్పటికీ గూడుకట్టుకున్న రారాజు రాజన్న ప్రజా సంక్షేమానికి కొత్త అర్థం చెప్పి. ప్రజలు డబ్బులేక ఏ ఒక్క పేదవాడి విద్యార్థి విద్య ఆగకూడదు అని ఫీజురీ మెంట్ అందించినాడు. ఏపేదవాడు వైద్యనికి డబ్బులు లేక చనిపోకూడదు అని ఆరోగ్యశ్రీ 108 104 సృష్టించిన సృష్టికర్త విద్యకు వైద్యానికి కొత్త రూపంపోసిన మహా నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి. వెంకట్రాంరెడ్డి. బాబు రెడ్డి. చంద్ర నాయక్. రఫీక్. అబ్దుల్లా. చంద్ర నాయక్. మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కు సర్వం సిద్ధం

**కేవి పల్లి మేజర్ న్యూస్:** మండలంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో గురువారం మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు సర్వం సిద్ధం అయ్యిందని,ఘనంగా జరగనున్నాయని మండల విద్యాశాఖ అధికారులు పి.రెడ్డి భాషా మరియు డి.సుబ్రమణ్యం రెడ్డి లు ఉమ్మడి ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర విద్యాశాఖ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పిటిఎం సమావేశాలు మండలంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం రోజున పండుగ వాతావరణంలో నిర్వహించనున్నామని తెలియజేశారు. విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులకి ఇప్పటికే సమావేశపు ఆహ్వానాలు అందాయని, అలాగే పాఠశాల పూర్వపు విద్యార్థులు, దాతలు, ప్రజాప్రతినిధులను, పాఠశాల ప్రధానోపాధ్యాయుల, కమిటీ చైర్మన్ల ద్వారా ఈ సమావేశాలకు ఆహ్వానించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున ఉదయం 9 గంటలకి తల్లిదండ్రులని, దాతలను, పూర్వపు విద్యార్థులను, ఎస్ఎంసి సభ్యులను, ప్రజాప్రతినిధులను ,అధికారులని అందరినీ సమావేశానికి ఆహ్వానం పలుకుతారని ,అదే విధంగా ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులతో కలిసి ఫోటో తీసుకుని అంశమైన ఓపెన్ హౌస్ ఫోటో బూత్ కార్యక్రమం ఉంటుందని, తదనంతరం తొమ్మిది గంటల 30 నిమిషాల నుండి ప్రతి తల్లిదండ్రులతో వ్యక్తిగతంగా వారి యొక్క పిల్లల పురోగతి నివేదిక మరియు ఆరోగ్య నివేదిక గురించి చర్చ ఉంటుందని ,అనంతరం 11 గంటల నుండి తల్లిదండ్రుల కోసం పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం 11:30 గంటల నుండి సమావేశపు కార్యక్రమం నిర్వహిస్తారని,ఇందులో తల్లికి వందనం కార్యక్రమం లో భాగంగా తల్లులకి తమ యొక్క పిల్లల చేత పాదాభివందనం పుష్పార్చన నిర్వహిస్తారని ,అనంతరం ప్రధానోపాధ్యాయులు పాఠశాల పురోగతి పైన నివేదికను చదివి వినిపిస్తారని ,తర్వాత గత సంవత్సరం పాఠశాల లో ఉత్తమ ప్రగతి సాధించిన విద్యార్థుల చేత ప్రసంగం ఉంటుందని ,అనంతరం సైబర్ క్రైమ్ మరియు డ్రగ్స్ రహిత సమాజం పైన విద్యార్థుల ద్వారా సందేశం, చివరగా ముఖ్య అతిథుల సందేశం ఉంటుందని ఆఖరున తల్లి పేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనాన్ని విద్యార్థులతో కలిసి సమావేశానికి విచ్చేసిన అతిథులు, తల్లిదండ్రులు, పూర్వపు విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ కలిసి సహపంక్తి భోజనాలతో కార్యక్రమం ముగుస్తుందని మండల విద్యాశాఖ అధికారులు తమ ప్రకటనలో తెలియజేశారు. కావున మండలంలోని తల్లిదండ్రులు అందరూ తమ యొక్క పిల్లలతో పాటు గురువారం రోజున ఉదయమే పాఠశాలకు హాజరై ఈ యొక్క మెగాపేటియం సమావేశాలని దిగ్విజయం చేయాలని మండల విద్యాశాఖ అధికారులు తమ ఉమ్మడి ప్రకటనలో తెలిపారు.

సూర్య www.suryaa.com
బుధవారం 9 జూలై 2025

# మాజీ సీఎం వైఎస్సార్ పాలన ఏపీ చరిత్రలో సరికొత్త అధ్యాయం

– కొనియాడిన వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ – తట్టివారిపల్లె వద్ద ఘనంగా 76వ జయంతి వేడుకలు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** జన హృదయ నేత,దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పాలన ఏపీ చరిత్రలో సువర్ణాధ్యాయమని ఆయన 76వ జయంతి వేళ మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.మంగళ వారం స్వర్గీయ వైఎస్సార్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని తట్టి వారిపల్లిలో తట్టి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు,నివాళులర్పించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లా డుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిని ప్రపంచంలోని తెలుగు ప్రజలు భగవంతునితో సమానంగా ఆరాధిస్తారని, మాటతప్పని మడమతిప్పని గొప్ప ప్రజానాయకుడు వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు.ఆయన ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శమన్నారు.వైఎస్సార్ ఆశయ సాధనకై ఆయన తనయుడు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,ఎపిఎండిసి మాజీ చైర్ పర్సన్ షమీమ్ అస్లాం,తట్టి శ్రీనివాసులు రెడ్డి,వైస్ ఛైర్మన్ జింకా వెంకటా చలపతి, మాజీ ఏపీఎండీసీ చైర్ పర్సన్ షమీం అస్లాం, వైకాపా రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎ.కరీముల్లా,స్టేట్ యూత్ వింగ్ జాయింట్ సెక్రటరీ ఎస్.కే.ఇర్ఫాన్, మేధా వుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి,దండు శేఖర్ రెడ్డి, రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆవుల మల్లికా ర్జున,రాష్ట్ర మహిళా కార్యదర్శి బీరంగి రేవతి,సిద్ధల వేమారెడ్డి, గువ్వల నాగరాజ రెడ్డి,రఘునాథ్ రెడ్డి,అనంత మునిశేఖర్, కోళ్లబైలు అనిల్ కుమార్ రెడ్డి,కౌన్సిలర్లు ఎస్.వి.రమణ, ఈశ్వర్ నాయక్,మాజీ సైనికుడు చిప్పిలి మల్లికార్జున రెడ్డి,కొత్తపల్లి మహేష్ బాబు,హబీబ్, సర్పంచులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దఎత్తున హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ గొప్ప రాజకీయ దురంధరుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొని యా డారు. ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రమాణ స్వీకారం చేయగానే రైతు సంక్షేమానికి ఉచిత కరెంటు దస్త్రంపై తొలిసంతకం చేసిన మహా నాయకుడని కొని యా డారు.పల్లెలకు వైద్యాన్ని చేరువచేసి ప్రజల ప్రాణాలను రక్షించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.



# ఎన్ఆర్ఇజీఎస్ ద్వారా పండ్ల మొక్కల నాటింపు కార్యక్రమం





**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రైల్వేకోడూరు మండలం బయనపల్లి గ్రామంలో పండ్ల మొక్కలు నాటే కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఓబనపల్లి పంచాయితీ ఆధ్వర్యంలో, జిల్లా నీటి యాజమాన్య సంస్థ సహకారంతో నిర్వహించారు.గ్రామస్థులు, స్కూల్ విద్యార్థులు, అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా,ముఖ్య అతిథులుగా రైల్వేకోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇన్‌చార్జ్ మరియు కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ,మరియు తనయుడు యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి విచ్చేశారు. మొక్కలు నాటడం ద్వారా గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు ఆర్థిక భరోసా పొందే అవకాశం లభిస్తుందని వారు అన్నారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకత్వం గ్రామీణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నదని, ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. యువతలో పర్యావరణ పరిరక్షణపై అవగాహనపెంచేందుకుఇలాంటి కార్యక్రమాలు అత్యంత కీలకమని వారు అన్నారు. ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, మనందరిది. ఒక్కొక్క మొక్క మన భవిష్యత్తుకి పెట్టుబడి. బయనపల్లిలో మన గ్రామస్థులు ఇలా పెద్ద సంఖ్యలో పాల్గొనడం నాకు చాలా సంతోషం కలిగించింది. టీడీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం ఇలాగే ఉండాలి. మొక్కలు నాటితే కేవలం ఆక్సిజన్‌నే కాదు, ఆదాయం కూడా వస్తుంది. ఈ పథకం ద్వారా ఉపాధి కల్పనతో పాటు గ్రామాల ఆర్థిక స్థితిగతులు మెరుగవుతాయి. ప్రతి గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తాం.ఈ కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు, ఎన్డీఏ కుటమి నాయకులు, ప్రజల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# దాతల దాతృత్వాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరాజు



**సంబేపల్లి మేజర్ న్యూస్:** దాతలదాతృత్వాన్నివిద్యార్థులు సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని నోబెల్ టీచర్స్ అసోసియేషన్(ఎన్.టి.ఏ)రాష్ట్రఅధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు పేర్కొన్నారు. మంగళవారం గున్నికుంట్ల గ్రామ కస్పా ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆ పాఠశాల పూర్వపు విద్యార్థి,ప్రభుత్వ ఉపాధ్యాయుడు కొండూరు మురళీమోహన్‌రాజుదాతృత్వంతో పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్,పెన్నులు, పెన్సిల్లు,క్రీడా సామాగ్రితో పాటు తదితర విద్యాసామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ పుట్టిన ఊరికి,తను చదివిన పాఠశాలకు ఎంతో కొంత సేవ చేయాలన్న దృఢ సంకల్పంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మురళి విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందజేయడం హర్షించదగ్గ విషయం అన్నారు.కార్యక్రమంలోఎంఈఓ2 శ్రీనివాసులుఎస్టియు జిల్లాఅధ్యక్షులు అంకం శివారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యా యులు సిజికె రామచంద్రరాజు,మాజీ సర్పంచ్ సిద్ధారెడ్డి,ఉపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి, మనోహర్,రవీంద్ర రాజు జనార్ధన్ రాజు, తాతిరెడ్డి,టిడిపి నాయకులు విశ్వనాథరెడ్డి, నారాయణరెడ్డి,శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

# మెగా పీటీఎం 2.0 కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం : ఎంపీడీవో హరి నారాయణ



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు ఎంపీడీవో కార్యాల యంలోమంగళవారం మండల అభివృద్ధి అధికారి హరి నారాయణ ఆధ్వర్యంలో మండలంలోని అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని అని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో మెగా పీటీఎం 2.0 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఎంపీడీవో హరి నారాయణ అధికారులను తెలిపారు. పేరెంట్– టీచర్ మీటింగ్ ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రేపు జరిగే మేగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాల ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని అధికారులకు తెలిపారు. విద్యార్థులతో స్వయంగా ఆహ్వాన పత్రికలను తయారు చేయించి కార్యక్రమాని స్థానిక ప్రజాప్రతినిధులను పూర్వ విద్యార్థులను ఆహ్వానించాలన్నారు. సంబంధిత పాఠశాల, కళాశాలల్లో ప్రతిభ సాధించిన వారు ఎవరైనా ఉంటే వారు షైనింగ్, స్టార్ అవార్డులు తీసుకున్న వారందరినీ ప్రత్యేకంగా ఆహ్వానించాలన్నారు. అలాగే పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా సమావేశానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు విద్యార్థికి సంబంధించిన సమగ్ర పురోగతి కార్డులను అందించాలన్నారు. సమావేశంలో పాఠశాల విద్యాపరమైన పనితీరు, కార్యాచరణ ప్రణాళికల గురించి చర్చించాలన్నారు. పాఠశాల అభివృద్ధికి సంబంధించి తల్లిదండ్రులసలహాలు,సూచనలుకూడాతీసుకోవాలన్నారు. అదే విధంగా శుభ్‌దిన్ భోజనం పేరుతో మధ్యాహ్న భోజనం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ప్రదీప్, ఎస్సై నరసింహుడు, మండల విద్యాశాఖ అధికారులు ఎన్ వెంకటరమణ, శంకరయ్య, ఈవో ఆర్ డి మోహన్ ప్రతాప్, ఏపీఓ నారాయణస్వామి పాల్గొన్నారు.

# సద్దల హరికుమార్ అత్యున్నత స్థానానికి ఎదగాలి

– కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ఆకాంక్ష

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** సద్దల హరికుమార్ భవిష్యత్తులో ఉన్నత స్థితికి ఎదగాలని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి పేర్కొన్నారు. మంగళవారం కేఎంఆర్ కాంప్లెక్స్‌లో పసుపులేటి చలపతి ఆధ్వర్యంలో మిత్రులు ,శ్రేయోభిలాషుల సమక్షంలో హరికుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి శాలువా,పూల మాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగాపసుపులేటిచలపతి మాట్లాడుతూ ఎల్లప్పుడూ తన వెన్నంటే ఉంటూ,తాను చేపట్టేటువంటి కార్యక్రమాలకు సహాయ, సహకారాలు అం దిస్తున్న హరికుమార్ జన్మదినవేడుకలుజరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. తనతోపాటు అందరూ బాగుండాలని మనస్తత్వం కలిగిన యువకుడని, అందరితో కలివిడిగా ఉండే హరికుమార్ ఆ భగ వంతుడి ఆశీస్సులతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ సైనికుడు శివారెడ్డి,కురవంక ఉపసర్పంచ్ నాగరాజు,రామ్మోహన్,చెంద్రాయుడు,బీవైఎస్ పునీత్,గొంగడి కృష్ణమూర్తి, చిరంజీవి, ప్రసాద్,మధు తదితరులు పాల్గొన్నారు.



# కన్నులపండుగలా పసుపులేటి వరప్రసాద్ జన్మదిన వేడుకలు

– శుభాకాంక్షలు తెలిపిన మంత్రి మండిపల్లి,కూటమి నాయకులు – కూరపర్తి ఆశ్రమం,ఆనంద నిలయాలలో అన్నవితరణ కార్యక్రమం





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి మండలం, చిప్పిలి పంచాయతీకి చెందిన టిడిపి యువ నాయకులు పసుపులేటి వరప్రసాద్ జన్మదిన వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి.బైపాస్ రోడ్డులోని రాయల్ అరేబియా ఫంక్షన్ హాల్ నందు జరిగిన ఈ వేడుకలకు కూటమి నాయకులు,చిప్పిలి వాసులు పెద్దఎత్తున తరలివచ్చారు.ఇందులో భాగంగా కేక్‌కట్‌చేసిశాలువాల,పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలకు మదనపల్లి నియోజకవర్గం టిడిపి సమన్వయకర్త మార్పూరి సుధాకర్ నాయుడు,జనసేన పార్టీ కో – కన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరి,కురవంకసర్పంచ్‌పసుపులేటి చలపతి ,తంబళ్లపల్లె నియోజకవర్గం టిడిపి అబ్జర్వర్ సీడ్ మల్లికార్జున నాయుడు,యాళగిరి దొరస్వామి నాయుడు,బిజెపి నాయకులు వెంకటరమణారెడ్డి,బండి ఆనంద్,మహబూబ్ ఖాన్,వాల్మీకి నాయకులు పులి శ్రీనివాసులు,సద్దల జయసింహా,మాజీసైనికులుశివారెడ్డి,మల్లికార్జున రెడ్డి, రజినీ కుమార్,జి.వి.నాయుడు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పసుపులేటి వరప్రసాద్ చిన్న వయసులోనే రాజకీయంగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ తనదైన గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు.అందరి శ్రేయస్సు కోరే పసుపులేటి వరప్రసాద్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.అదేవిధంగా కూరపర్తి సాయి చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ,ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న ఆనంద నిలయంలో అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పసుపులేటి వరప్రసాద్ మాట్లాడుతూ తన పుట్టినరోజు వేడుకలకువిచ్చేసిఆశీర్వదించినప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు. భవిష్యత్తులో అందరి ఆదారాభిమానాలు తనపై ఇలాగే కొనసాగాలనే కోరుకున్నారు.అంతకుముందుసోమవారంరాత్రి రాయచోటిలోమంత్రిమండిపల్లిరాంప్రసాద్‌రెడ్డిని మర్యాదపూర్వకంగాకలిసిఆయనఆశీర్వాదాలుతీసుకున్నారు. అదేవిధంగాపసుపులేటివరప్రసాద్‌నిమంత్రిశాలువాతో సత్కరించి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.





# గ్రామ గ్రామాన వైఎస్సార్ జయంతి వేడుకలు

మార్మోగిన జోహార్ వైఎస్‌ఆర్ నినాదాలు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వైఎస్సార్ పేరు వినగానే ప్రతి గుండె తడిసిపోతుంది. నవ్వులో నమ్మకం, మాటల్లో మమకారం, పని తీరులో ప్రజా భరణి కనిపించే మహానేత. మాట తప్పని, మడమ తిప్పని ధీశాలి. అభివృద్ధి, సంక్షేమానికిసమతుల్యంచూపినఆదర్శ నాయకుడు. వైఎస్‌ఆర్ 76వ జయంతి సందర్భంగా 16 సంవత్సరాల క్రితం శారీరకంగా దూరమైన ప్రజల హృదయాలలో ఆ మహానేత సజీవంగా వున్నాడు. ఆయన జ్ఞాపకాలు మాత్రం కాలగర్భంలో కలవలేదు. ఆయన రూపం, రాజకీయం, ప్రజల పట్ల ప్రేమ.. ఇంకా అనేక హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయి.ఆయన పాలనలోనే పేదవాడికి పౌర హక్కులు గుర్తించబడ్డాయి. రైతన్నకు గౌరవం లభించింది. విద్యార్థికి భవిష్యత్ కనిపించింది. ఆరోగ్యం బాగలేనివారికి ఆరోగ్యశ్రీ రూపంలో భరోసా కల్గింది. వైఎస్సార్ 76వ జయంతిని పురస్కరించు కొని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాయచోటి నియోజకవర్గం అంతటా గ్రామ గ్రామాన ఘనంగా వేడుకలు నిర్వహించారు. ప్రతి ఊర్లో వైఎస్‌ఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నేతలు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. కేక్ కటింగ్ కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలతో జయంతిని జన హృదయాల్లో నిలిపే ప్రయత్నం జరిగింది. జోహార్ వైఎస్సార్ అంటూ గర్జించిన నినాదాలతో గ్రామాలు మార్మోగాయి.జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన వైఎస్‌ఆర్ సంక్షేమ పథకాల స్పూర్తిని మరింత ముందుకు తీసుకెళ్లాలన్న లక్ష్యంతో నాయకులు, కార్యకర్తలు ఏకస్వరంతో నినదించారు. వైఎస్‌ఆర్ చూపిన మార్గమే మాకు దిక్సూచి..ప్రజల ఆశయాలే మాకు బాట అని కార్యకర్తలు ప్రతిన బూనారు. ఈ వేడుకలు కేవలం జ్ఞాపకాలకే కాదు.. సంకల్పాలకు, ప్రజల పట్ల బాధ్యతకు కొత్త ప్రారంభంగా నిలిచాయి.




# జయచంద్రారెడ్డి సారథ్యంలో గిరిజన తాండాలలో అభివృద్ధి వైపు పరుగులు



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలం గంగిరెడ్డిపల్లి, అన్నగారిపల్లి పంచాయతీలలోని గిరిజన తాండాలలో తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆదేశాల మేరకు సుపరిపాలన కు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. మంగళవారం ఏటిగడ్డతాండా, రేకలకుంట తాండాలతోబాటు అన్నగారిపల్లిలో టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, క్లస్టర్ ఇన్చార్జిలు కాలా నారాయణ, బేరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు. వైకాపా అరాచక పాలనలో తంబళ్లపల్లెను నిలువునా దోచేశారని నేటి కూటమి ప్రభుత్వం తంబళ్లపల్లె ఇంచార్జ్ జయచంద్రారెడ్డి సారథ్యంలో నియోజకవర్గం అభివృద్ధి వైపు పరుగులు పెడుతోందని మరింత అభివృద్ధికి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగేంద్ర నాయుడు, యువ గళం నేత బాలాజీ, పార్లమెంట్‌తెలుగుయువత కార్యదర్శి మధు నాయుడు, మల్లి కొండనాయుడు, సోమశేఖర్ నాయుడు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించండి

– ఉపాధి శ్రామికులకు 100 రోజుల పనిదినాలు కల్పించండి – జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**వీరబల్లి,మేజర్ న్యూస్ :** వీరబల్లి మండలం లో గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కల పెంపకాన్ని విస్తృతంగా చేపట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధితఅధికారులనుఆదేశించారు. మంగళవారం వీరబల్లి మండలం వంగిమల గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పండ్ల మొక్కలను నాటే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ పథకం కింద ఆర్. చంద్రశేఖర్ రెడ్డి రైతు పొలంలో కలెక్టర్ నిమ్మ చెట్లు నాటి రైతులను, ఉపాధి శ్రామికులను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కల పెంపకాన్ని చేపట్టడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు, గ్రామీణులకు ఉపాధి లభిస్తోందన్నారు. ఉపాధి హామీ పథకం కింద రైతుల పొలాల గట్లతో పాటు ఖాళీగా ఉండే ప్రదేశాలలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి ఉపాధి శ్రామికులకు వంద రోజుల పని దినాలు కల్పించాలని కలెక్టర్ డ్వామాఅధికారులనుఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా 5 వేల ఎకరాల్లో మొక్కలు నాటాలన్న లక్ష్యంలో భాగంగా మంగళవారం 1500 ఎకరాల్లో ఉపాధి శ్రామికులచే మొక్కలు నాటించడం జరిగిందని తెలిపారు. ఈ పథకం ద్వారా మామిడి, జీడి మామిడి, నిమ్మ, బత్తాయి, జామ, తైవాన్ జామ, కొబ్బరి, సపోటా, చింత నేరేడు, అంజీరా, అవకాడో, గులాబీ, మల్లె తదితర మొత్తం 20 రకాల పూలు పండ్ల మొక్కలను ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్న కాలు రైతుల పొలాల్లో నాటేందుకు ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహం కల్పిస్తు న్నదన్నారు. ఈఅవకాశాన్నిఉపాధి శ్రామికులం దరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.పండ్ల, పూలతోట లను పెంచుకోవడం వలన రైతులకు అభివృద్ధి చెందుతారని, రైతుకు నికర ఆదాయం వచ్చే అవకాశాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. మామిడి ఒకటే కాకుండా వివిధ రకాల పండ్ల మొక్కలను రైతులు పెంచుకునే విధంగా రైతులను ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. జాబ్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పథకం కింద 100 రోజుల పని దినాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి, ఏపీడి, తాహసిల్దార్, ఎంపీడీవో, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పేదల పక్షపాతి డాక్టర్ వైయస్సార్

**కలకడ,మేజర్ న్యూస్ :** పేదల ముఖ్యమంత్రి పేదల పక్షపాతి పేదల ప్రజల దైవంగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నిలిచిపోయారని కోన సర్పంచ్ సీనియర్ నాయకులు జిల్లా రాజగోపాల్ రెడ్డి కన్వీనర్ కమలాకర్ రెడ్డిలు అన్నారు. మంగళవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర 79వ జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పూజలు చేసి కేక్ కట్ చేసి పండ్లు మిఠాయిలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఈశ్వర్ నాయుడు వైఎస్‌ఆర్సిపి నాయకులు కుమార్ నాయుడు,షావత్‌తల్లిఖాన్‌మోహన్‌రాజా,హరినాథ్‌రెడ్డి,మాధవరెడ్డి, మధుసూదన్‌రెడ్డి,శివారెడ్డి,రామానుజులు,కుమార్ రెడ్డి, సర్పంచ్ రామచంద్ర, గుర్రప్ప, రవి, చిన్న,వెంకటరమణారెడ్డి, సద్దాం హుస్సేన్,జివి కిషోర్ పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com

బుధవారం
9 జూలై 2025

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



**పుల్లంపేట, మేజర్‌న్యూస్** : దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వర్యులైన డాక్టర్ వై యస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భంగా పుల్లంపేట బైపాస్ వద్ద ఉన్న వైయస్ఆర్‌విగ్రహమునకువైస్సార్సీపీ పుల్లం పేట మండల కన్వీనర్ సయ్యద్ ముస్తాక్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ గీత దేవి,వైస్సార్సీపీ సీనియర్ నాయకులు రామనాదం,విజయ్ కుమార్ రెడ్డి, కోడూరు నియోజకవర్గ పంచాయతిరాజ్ వింగ్ ప్రెసిడెంట్ మూరి శంకర్ రెడ్డి,ఎక్స్ సర్పంచ్ హరినాథ్ రెడ్డి, ఎక్స్ సర్పంచ్ కేశవ రెడ్డి, సర్పంచ్ ఆలం చెంగయ్య, మణి, మూగ వెంకటరెడ్డి,రామి రెడ్డి, సిద్ధా రెడ్డి , రామి రెడ్డి, టీ సుబ్బారెడ్డి ,సయ్యద్ రిజ్వాన్, ఖాసీం, అల్లాబకష్, పెరియవరం పుల్లయ్య, ఇతర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చిన్న సన్న కారుల రైతులను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం



**నందలూరు మేజర్ న్యూస్:** మంగళవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల చెట్లు నాటే కార్యక్రమాన్ని పాటూరు గ్రామపంచాయతీలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన రేవూరి వేణుగోపాల్ పాల్గొని చెట్లు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా 100% ఉచితంగా చిన్న సన్నకారు రైతులకు పండ్ల చెట్లను ఎరువులు ఉచితంగా ఇస్తూ నాటిస్తుందని అన్నారు. ప్రతి ఒక్క రైతు కూడా ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన ఉంటూ రైతులకు అన్నిరకాలుగాసహకారం అందిస్తుందన్నారు. దాదాపు రాష్ట్రంలో ఒక లక్ష ఎకరాలలో పండ్ల తోటలు వెయ్యాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఉన్నారనిఅన్నారు ఈ కార్యక్రమం లోస్పెషల్ఆఫీసర్‌పిల్లయ్,ఎంపీడీవో రాధా కృష్ణ,ఏపీవోమురళి అధికారులు పాల్గొన్నారు.

## మరపురాని మహనీయుడు వైయస్సార్

### సర్పంచ్ రుక్మిణి అమరనాథ్ రెడ్డి

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేసిన మరపురాని మహనీయుడు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని సర్పంచ్ రుక్మిణి అమరనాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఖాదర్ వలీ అన్నారు. మంగళవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా బి.కొత్త కోట మండలంలోని తుమ్మణంగుట్ట గ్రామం నందు ఆయన విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి పంపిణీ చేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వ హయాం లో రాష్ట్రం ప్రగతి పథంలో నడిచిందన్నారు. నియోజవర్గ అభివృద్ధికి ఆయన చేసిన కృషి ప్రశంసనీయం అన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల సంక్షేమానికి నవరత్నాల ద్వారా పేదల జీవితాలలో వెలుగులు నింపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్ర మంలో బిసి అధ్యక్షులు ఉజ్జయిని సాంబ శివ,నియోజవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు నేరెళ్ల రెడ్డి హరి,గొల్లపల్లి సర్పంచ్ పుష్పలత విజయభాస్కర్ రెడ్డి,శీలంవారి పల్లి సర్పంచ్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో వైఎస్ఆర్ 76వ జయంతి



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండల నందు ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో దివంగత మహానేత డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను వైఎస్ఆర్ విగ్రహం దగ్గర పూలమాల వేసి అనంతరం కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు నేడు వచ్చిన అన్ని ప్రభుత్వాలు అమలు చేయక తప్పదు. ప్రజలకు చెరువుగా ఉపయోగ పడే పథకాలు నేడు అని రాజకీయ రద్దు చేయలేని పరిస్థితి. ఎలాంటి పథకాలద్వారా ప్రజల గుండెలో నిలిచిపోయిన నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నందలూరు జడ్పీటీసీ గడికోట వెంకట సుబ్బారెడ్డి, నల్లతీమమ్మాయపల్లి సర్పంచ్ గీతాల నరసింహా రెడ్డి, అరిగేల సౌమిత్రి, గోబ్బిల్ల త్రినాథ్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు అనుదీప్, నడివీధి సుధాకర్, మహిళా అధ్యక్షురాలు పల్లె మాధవి, ఎంపీటీసీ సుభాన్, గుండు మల్లికార్జున రెడ్డి, గుణ యాదవ్, అజీజ్,వాలంటీర్స్‌విభాగంనియోజకవర్గం అధ్యక్షులు భాస్కర్ యాదవ్, శ్రీధర్, నరసారెడ్డి, ఇబ్బు, షావల్లి, సర్పంచ్ పాటూరు మోహన్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు కసిరెడ్డి గంగిరెడ్డి,హస్తవారం సుబ్బారామిరెడ్డి, విజేయుడు, పాటూరు చంద్ర,నాగేశ్వర రెడ్డి, నవాబ్, జాఫర్ బేగ్, షాజహాన్, ఖలీం, ఓర్సు శ్రీనివాసులు,మురహరి, మోద పుతులసుధాకర్,ముమ్మాడిశెట్టిసుధాకర్, పుత్త శంకర్, పొత్తపి సర్పంచ్ విజయ్‌కుమార్,ఎముకదుర్గయ్య,పనతలగంగయ్య, ఆంజనేయులు, గోల్డ్ మస్తాన్,గంగినా యుడు, మధు రాజు,శ్రీనివాస్ రాజు, వెంక టయ్య ,భూషణం, రమణ, లేబాక రమణ, మరియు మహిళా నాయ కురాలు వాణిశ్రీ, లక్ష్మీదేవి, దేవి తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రతా మనందరి బాధ్యతా : డిఎల్‌పిఓ మస్తాన్ వల్లి

**నందలూరు మేజర్‌న్యూస్:** పంచాయతీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన భాధ్యత మనందరి పైన ఉందని డి ఎల్ పి ఓ మస్తాన్ వల్లి అన్నారు. మంగళ వారం ఆయన నాగిరెడ్డి పల్లి మేజర్ పంచాయతీ మరియు పాటూరు పంచాయతీలోని లలో డిప్యూటీ ఎంపీడీవో సునీల్ కుమార్ తో కలసి పర్యటించారు. పాటూరు లో కొత్తగా ఏర్పాటు చేసిన డంప్పింగ్ యార్డ్ ను పరిశీలించారు. తడి చెత్తను పొడి చెత్తను వేరు వేరుగా సేకరించి వాటిని వాటిని చెత్త నుండి సంపద తయారు చేసే పద్ధతులను వివరించారు. అనంతరం నాగిరెడ్డి పల్లి మేజర్ పంచాయతీ లోనివార్డులో సంచరించి చెత్తను వాహనాల లో మాత్రమే వేయాలని, రోడ్లపై వేసిన దానివల్ల జబ్బులు వచ్చే ప్రమాదం ఉందని ప్రజలకుఅవగాహనకార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్ర మంలో ఎంపీడీవో రాధాకృష్ణ, పాటూరు సర్పంచ్ ఎ . స్వరూపా మోహన్ రెడ్డి , పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## అత్యంత పారదర్శకంగా టిడిపి కమిటీల ఎంపిక ప్రక్రియ

### – 31వ వార్డు సమావేశంలో అబ్జర్వర్ మల్లికార్జున రెడ్డి వెల్లడి – ఘనస్వాగతం పలికిన తమ్మిశెట్టి రామకృష్ణ



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలో వార్డు కమిటీల ఎంపిక ప్రక్రియఅత్యంతపారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు మదనపల్లి సంస్థాగత ఎన్నికల పరిశీలకులు మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాత్రి 31వ వార్డు కమిటీల నియామకానికి సంబంధించి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి పరిశీలకులు మల్లికార్జున రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకాగా టిడిపి సీనియర్ నాయకులు పచ్చిపాల రామకృష్ణ ఆచారి ఆధ్వర్యంలో కమిటీల ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచనలు మేరకు,సీనియర్ నాయకుల సలహాల మేరకు వార్డులలో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని గుర్తించి,స్థానిక టిడిపి నాయ కుల అభిప్రాయం మేరకు కమిటీలలో చోటు కల్పిస్తామన్నారు. తెలుగుదేశం పార్టీలో నిస్వార్థంగా పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ కోసం నిరంతరం పనిచేసే వారికే ప్రాధాన్యతనివ్వాలని ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. సమన్వయంతో పనిచేసి అన్ని వార్డులలో కమిటీలను విజయ వంతంగా పూర్తిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గంగారపు రామ్మూర్తి నాయుడు, వల్లిగట్ల వెంకటరమణ, యర్రబల్లి వెంకట రమణారెడ్డి, బొమ్మిశెట్టి పురుషోత్తం,కోన భాస్కర,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు నాదెండ్ల అరుణ్ తేజ్,పురుషోత్తం,బాబు నాయుడు,హొటల్ శంకర,కదిరి రామచంద్ర,ఎం.మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

### రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలనే ఆయన ఆకాంక్షను నెరవేరుస్తాం – కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : స్వర్గీయ వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రశాంత్ నగర్ ఎక్స్ టెన్షనులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రెడ్డి సాహెబ్ అధ్యక్షతన స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే ఆయన చిత్రపటానికి పూలమాల వేసి,కేక్ కట్ చేసి పంచిపెట్టి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వర్గీయ వైయస్ఆర్ ఆశయాలను ఏపిసిసి అధ్యక్షురాలు షర్మిళా రెడ్డి ఊపిరి పోస్తు,పార్టీకి పూర్వవైభవం తీసుకురావడానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆలాగే వైయస్అర్ ఆశయాల సాదనకు పునరంకితమవుతామని ప్రకటించారు. వైఎస్సార్ బౌతికంగా దూరమై 16 ఏళ్లు గడుస్తున్నా ఆయన వేసిన అడుగులు నేటికీ స్ఫూర్తిదాయకంగా కొనసాగుతున్న విషయాన్ని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ,ఫీజు రీయంబర్స్ మెంట్, ఉచిత విద్యుత్,రైతురుణాల మాఫీ తదితర పథకాలతో పేద ప్రజల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి అజరామరమన్నారు. సంక్షేమ పథకాలతోబాటు జలయజ్ఞం ద్వారా వ్యవసాయ రంగానికి పారిశ్రామిక అభివృద్ధితోపాటు,సమాజ పురోభి వృద్ధికి ఆయన వేసిన అడుగులు నేటికి ఆదర్శంగా ఉన్నాయని పేర్కొన్నారు. వైయస్ఆర్ మన నుండి దూరమైన ప్రజల హృదయాల్లో ఎప్పటికి బ్రతికే ఉంటారన్నారు. వైఎస్సార్ వారసురాలిగా షర్మిలా రెడ్డి రాహుల్ గాంధీని భారత ప్రధానిగా చూడాలనే వైఎస్సార్ ఆశయంతో పార్టీకి నూతన జవసత్వాలు నింపుతున్నారని చెప్పారు. ఈ కార్యక్ర మంలో పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ మీనా కుమారి,పట్టణ మైనార్టీ అధ్యక్షులు మహబూబ్ పీర్,మాజీ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్య క్షులు,మాజీ బీసీ సెల్ మండల అధ్యక్షులు ఆర్.నాగరాజు, మాజీ పట్టణ ఉపాధ్యక్షులు పాలేటి,మాజీ పట్టణ మహిళా అధ్యక్షురాలు ఈశ్వరమ్మ,మాజీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఖాసిం వల్లి,మాజీ టౌన్ సెక్రటరీ మహమ్మద్ అలీ,కార్యకర్తలు పాల్గొన్నారు.



# మెగా పేరెంట్స్ మీట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



### – ప్రధానోపాధ్యాయులకు ఎంపీడీవో కృష్ణవేణి పిలుపు

**బి.కొత్తకోట, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ చామకురి శ్రీధర్ ఆదేశాల బి.కొత్తకోట మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) బి.కొత్తకోట నందు రేపు అనగా గురువారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కృష్ణవేణి తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ జూమ్ మీటింగ్ కూడా నిర్వహించబడుతుందన్నారు.ప్రతి పాఠశాలను 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న బాలబాలికలు ఏక్ పెడ్ మాకి నాం పర్ కార్యక్రమంలో భాగంగా ప్రతి పాఠశాలకు రేపు ఉదయం మొక్కలు అందజేయ బడతాయని,విద్యార్థుల ద్వారా వాటిని పాఠశాలలో లేదా వారి ఇంటిదగ్గర నాటి నాలుగు సంవత్సరాలపాటు సంరక్షించే విధంగా ఉపాధ్యాయులు చూడాలని తెలియజేశారు.మొక్కలు నాటిన విద్యార్థులకు గ్రీన్ పాస్పోర్ట్ అందజేయబడుతుందని తెలిపారు.అదేవిధంగా మెగాపేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నాడు తల్లిదండ్రులను,ప్రజాప్రతినిధులను,గ్రామ పెద్దలను పాఠశాలకు ఆహ్వానించి ప్రభుత్వం పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు,తల్లికి వందనం వంటి అంశాలను తెలియజేయాలని,ఆ వివరాలను లీప్ యాప్ లో నమోదు చేయాలన్నారు.30 సెకండ్స్ నిడివిగల వీడియోను అప్లోడ్ చేయాలని, అదే విధంగా మూడు ఫోటోలను కూడా అప్లోడ్ చేయాలని ఎంపీడీఓ తెలియ జేశారు.అనంతరం మండల విద్యాశాఖ అధికారి రెడ్డి శేఖర్ మాట్లాడుతూ మొక్కలు నాటడంతోపాటు వాటిని సంరక్షించడం ధ్యేయంగా తల్లి పేరుపైన వాటిని సంరక్షించాలని తెలిపారు.విద్యార్థుల ప్రగతి గురించి హోలిస్టిక్ ఫోగ్రస్ కార్డ్స్ అన్ని పాఠశాలలకు అందజేయడం జరిగిందని,వాటిని ప్రతి ఒక్క విద్యార్థికి అందజేసి పేరెంట్స్ ఎదురుగా విద్యార్థి ప్రగతి గురించి వివరించాలని,తల్లికి వందనం,డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులకు అందజేస్తున్న సన్నబియ్యం భోజనం,సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర, పి.ఎం.శ్రీ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు,పాల్ లాబ్ ద్వారా విద్యార్థులకు డిజిటల్ విద్య అందజేయడం,మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు తరగతికి ఒక్క ఉపాధ్యాయుడు నియామకం,క్రీడా సౌకర్యాలు,పాఠశాల గ్రాంట్,ప్రతి పాఠశాలలోను యోగా తరగతులు,శనివారం నో బ్యాగ్ డే లాంటి కార్యక్రమాలను గురించి తల్లిదండ్రులకు వివరించాలని తెలియజేశారు.మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ వివరాలను లీప్ యాపులో నమోదు చేయడం తప్పనిసరని ఈ సందర్భంగా మరొకసారి గుర్తు చేశారు.జిల్లా విద్యాశాఖ అధికారి అందజేసిన మినిట్ టూ మినిట్ ప్రోగ్రాం ప్రకారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కు పేరెంట్స్ ను,అధికారులను,ప్రజా ప్రతినిధులను అందరినీ ఆహ్వానించి దిగ్విజయంగా నిర్వహించాలని మండల విద్యాశాఖ అధికారి పాఠశాల మరియు కళాశాల ప్రధానోపాధ్యాయులు,ప్రిన్సిపాళ్లను కోరారు.ఈ సమావేశంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.భాస్కర్,మోడల్ ప్రైమరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# గంగరాజుపోడు ఎస్టి కాలనీలో జన సురక్ష కార్యక్రమం



__రైల్వేకోడూరు మేజర్ న్యూస్__ : రైల్వేకోడూరు మండల పరిధిలోని మాధవరం పోడు గంగరాజు పోడు ఎస్టి కాలనీలో జన సురక్ష కార్యక్రమం బ్యాంకు సేవలు వినియోగించు కోవాలి- మేనేజర్ రైల్వే కోడూరు మండల పరిధిలోని మాధవరం పోడు గ్రామపంచాయతీలో ఉన్న గంగరాజుపోడు ఎస్టి కాలనీలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో జన సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని బ్యాంకు మేనేజర్ సిఎస్ ప్రసాద్ తెలిపారు. జనసురక్ష, ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలలో భాగంగా గ్రామాల్లోని ప్రజలకు బ్యాంకు పథకాలను చేరువ చేసే ఉద్దేశంలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. బ్యాంకు సేవలు, పొదుపు ఖాతా,లోన్లు, పీఎం ఈజిపి ఉపయోగాలు తెలిపారు.అనంతరం అసిస్టెంట్ మేనేజర్ పి సోనీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి బ్యాంక్ ఖాతా కలిగి ఉండాలని అందుకు ప్రధానమంత్రి జన్ ధన్ యోజన కింద సున్నా అకౌంట్లు తెరవడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలలో భాగంగా పి ఎం ఎస్ బి వై, పీఎం జేజేబి వై, సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్ యోజన, ఫిక్స్డ్ డిపాజిట్లు, ఆర్డి అకౌంట్లు, బంగారం పైన, గృహ రుణాలు, ఎస్ హెచ్ జి రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డు, ఇండ్లు, స్థలాలు తాకట్టు, వాహనరుణాలు,ముద్ర రుణాలు, వ్యవసాయం వాటి పైన ఇచ్చే రుణాలు వాటి ఉపయోగాలను సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్లు పి ప్రతాప్, శ్రీహరి బాబు తెలియజేయడం జరిగింది. అనంతరం బ్యాంక్ సిబ్బంది ఆధ్వర్యంలో జె డి వై సున్నా అకౌంట్లో నమోదు చేయడం జరిగింది. అదేవిదంగా సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు వంటివి ఏ విధంగా చేస్తారో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ సెట్టిగుంట సిబ్బంది ఉమాదేవి, మహేష్, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ , సచివాలయం సిబ్బంది, విడ్స్ సీ యఫ్ ఎల్ కౌన్సిలర్లు ప్రతాప్, శ్రీ హరి బాబు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.పోడు గ్రామపంచాయతీలో ఉన్న గంగరాజుపోడుఎస్టికాలనీలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో జన సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని బ్యాంకు మేనేజర్ సిఎస్ ప్రసాద్ తెలిపారు. జన సురక్ష, ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలలో భాగంగా గ్రామాల్లోని ప్రజలకు బ్యాంకు పథకాల ను చేరువ చేసే ఉద్దేశంలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందనిబ్యాంకుసేవలను వినియోగించుకోవాలని తెలిపారు . బ్యాంకు సేవలు, పొదుపు ఖాతా,లోన్లు,పీఎంఈజిపి ఉపయోగాలు తెలిపారు.

# జయచంద్ర రెడ్డి చొరవతో అన్నా క్యాంటీన్ మంజూరు



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు స్థానిక మార్కెట్ యార్డ్ లో తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి చొరవతో అన్నా క్యాంటీన్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. భవన నిర్మాణానికిరూ61లక్షలుమంజూరుచేసింది.ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్‌గా పేరుపొందిన ములకలచెరువు టమాట మార్కెట్ లో అన్నా క్యాంటీన్ భవన నిర్మాణానికి మంగళవారం అధికారులు స్థల పరిశీలన చేశారు.ఎంపీడీవో హరి నారాయణ, మార్కెట్ కమిటీ కార్యదర్శి నవీన్ కుమార్ రెడ్డి, ఏఈ ప్రకాష్, ఈవో ఆర్డి మోహన్ ప్రతాప్, పంచాయతీ కార్యదర్శి రామానాయక్, మార్కెట్‌కమిటీసూపర్వైజర్ బాలాజీ తదితరులు స్థల పరిశీలనలో పాల్గొన్నారు.

# గురు పౌర్ణమికి ఘనంగా ఏర్పాట్లు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** జూలై,11 న గురు పౌర్ణమి పండుగ సందర్భంగా ఘనంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి మండలంలోని భాకరాపేట సమీపన పోలీస్ పటాలయం ఎదురుగా ఉన్న, శ్రీ శిరిడి సాయి మందిరంలో జూలై11 న గురు పౌర్ణమి పండుగ సందర్భంగా భక్తులకు అన్ని వసతులుసమకూర్చే విధంగా ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం మాట్లాడుతూ గురువారం గురు పౌర్ణమి పండుగ సందర్భంగా ఉదయం,స్వామివారికి,కాకడహారతి, సుప్రభాతం,పంచామృత అభిషేకం, 12 గంటల నుండి, అన్న ప్రసాదాలు, 3 గంటల నుండి గ్రామోత్సవం ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నామని ప్రతి ఒక్కరూసాయి అనుగ్రహం పొందాలని తెలిపారు

# పొన్నవోలు పంచాయతీ సెక్రటరీగా లలిత



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అమలుపరిచిన సాధారణ బదిలీలో భాగంగా మండలంలోని పొన్నవోలుపంచాయతీసెక్రెటరీగా విధులు నిర్వహిస్తున్న విజయ్ కొండాపురం, మండలానికి బదిలీ కావడంతో వేంపల్లి మండలం నుండి లలిత అనే పంచాయతీ కార్యదర్శినిసిద్ధవటంమండలం పొన్నవోలు పంచాయతీ సెక్రెటరీగా నియమితులయ్యారు

# ప్రకృతి అందాలను ప్రజలకు దూరం చేసే చర్యలు మానుకోండి

### – రాందేవ్ బాబాకు హార్శిలీహిల్స్ భూములు అప్పగించొద్దు – హార్సీహిల్స్ దొంగలపాలు కాకుండా పోరాటాలు చేస్తాం – సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ వ్యాఖ్యలు



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** ఆహ్లాదకరమైన హార్సీహిల్స్ భూములను కార్పొరేట్లకు దోచిపెట్టి ప్రకృతి అందాలను ప్రజలకు దూరం చేయొద్దని మంగళవారం హార్సిలీహిల్స్ పర్యటన సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా కే.నారాయణ మాట్లాడుతూ ఆంధ్ర ఊటీగా పేరు ఉన్న అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గంలోని హార్సీహిల్స్ ను నకిలీ మందులు అమ్ముకునే రాందేవ్ బాబాకు అప్పగించాలనుకోవడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు.165 సంవత్సరాల క్రితం హార్సిలీహిల్స్ అనేది ఉమ్మడి కడప జిల్లా కలెక్టర్గా ఉన్నటువంటి హార్శిలీ కనుగొన్నారని ఈ హార్శిలిహిల్స్ తిరుమల కొండ కంటే చాలా ఎత్తైన సౌందర్యమైన ప్రదేశమని ఇది పర్యాటక కేంద్రంగా మార్చడానికి ఆర్.సి అనే కలెక్టర్ మంచి పని చేశారన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కమ్యూనిజం లేదు సోషలిజం లేదు టూరిజం ఒకటే అన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నేను టూరిజంపైన కూడా నమ్మకం కోల్పోయావా దీనిని ఎందుకు డెవలప్ చేయడం లేదు చంద్రబాబు అని ప్రశ్నించారు.రాందేవ్ బాబా కార్పొరేట్ సంస్థలకు సమానంగా ఎదిగాడని అతను నకిలీ కపట బాబా అని అన్నారు.ఈ హార్సీలీహిల్స్ చూడడానికి రాందేవ్ బాబా వస్తే మదనపల్లె మొత్తం ట్రాఫిక్ మూసేశారని ఇక్కడ కూడా చిన్నచిన్న వ్యాపారస్తులు హోటల్లో అన్ని మూసివేయడం ఇక్కడ ఉన్న వారందరినీ తరిమేశారని,ఇంకా ఇక్కడే అతనికి ఇస్తే సామాన్య ప్రజలకు స్థానం ఉండదని హార్సీలీహిల్స్ అనేది కాస్ట్లీ హిల్స్‌గా మారుతుందని,రాందేవ్ బాబాకు ఐఏఎస్, ఐపీఎస్ లు అతని వెంట వచ్చి ఊడిగం చేయడం ఏమిటని విమర్శించారు.రాందేవ్ బాబా ఏమన్నా దేశ ప్రధానా లేక రాష్ట్ర ముఖ్యమంత్రా దొంగ బాబా వస్తే అంత మర్యాదలు ఎందుకు చేశారని ఆయన ప్రశ్నించారు.రాందేవ్‌బాబాకుహార్సీలీహిల్స్ ఇస్తే అది అసాంఘిక కార్యక్రమాలకు వేదికగా మారుతుందని ఇప్పటికే దేశంలో అనేక నకిలీ దొంగ బాబాలను చూస్తున్నామని కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రికి అందా చందాలు కలిగినటువంటి సహజ సిద్ధ ప్రకృతిని ధ్వంసం చేయకుండా టూరిజం అభివృద్ధి చేయమని మీకు అంతగా ఇవ్వాలనుకుంటే జిడ్డు కృష్ణమూర్తి లాంటి సంస్థలకు ఇచ్చి మరింత అభివృద్ధి చేయమని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు. అన్నమయ్య జిల్లాలో నిరసన తెలపాలంటే ఆధార్ కార్డులు సమర్పించాలనడం ఇది ప్రపంచంలో ఎక్కడా లేని చట్టాన్ని అన్నమయ్య జిల్లా ఎస్పీ తీసుకొచ్చారా,ఈ ఎస్పీ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో లేదా హోం మంత్రి శాఖ ఆధ్వర్యంలో లేదా అని,ఆయనకు ఏమన్నా ప్రత్యేక అధికారాలు ఇచ్చారా అని నారాయణ ప్రశ్నించారు.ఈ ఎస్పీపైన రాష్ట్రప్రభుత్వం, హోం మంత్రి ఆలోచన చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయకుండా ప్రజా హక్కులను రాజ్యాంగాన్ని కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు,శివారెడ్డి,సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు,సహాయ కార్యదర్శి పి.మహేష్,కార్యవర్గ సభ్యులు తోపు క్రిష్టప్ప,సాంబ,మురళి, మనోహర్ రెడ్డి,సిపిఐ సీనియర్ నాయకులు బషీర్ ఖాన్,సిపిఐ ములకలచెరువు మండల కార్యదర్శి అంజనప్ప, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ్,సహాయ కార్యదర్శి వినయ్,నాయకులు సాయి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రెడ్డి సాహెబ్,బహుజన్ సేన నాయకులు శ్రీ చందు,మహేష్,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



# పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతతో వేగంగా పరిష్కరించండి



### ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించండి - జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**వీరబల్లి, మేజర్ న్యూస్ :** వీరబల్లి మండలంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన నాణ్యమైన పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవిన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం వీరబల్లి మండలం, వీరబల్లి గ్రామ పరిధిలో హరిజనవాడకు చెందిన వందాడి ప్రభాకర్ వివిధ రకాల సర్వేనెంబర్లలో తనకు చెందిన భూములను థర్డ్ పార్టీ వ్యక్తులు చుక్కల భూములకింద చూపించి ఇంటి స్థలాల ప్లాట్లు వేసి విక్రయిస్తున్నారని సంభందిత భూములపై విచారణ జరిపి న్యాయం చేయవలసిందిగా కలెక్టర్ వారిని కోరిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి సంబంధిత అర్జీ దారులతోలి లిమాట్లాడారు. ఈ విషయమై అర్జీ దారులు ఈ భూమి తనకు చెందినదని తన పూర్వీకుల నుండి ఈ భూమిలో వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నామని, అంతేకాకుండా ప్రభు త్వానికి అవసరం నిమిత్తం ప్రభుత్వ భవనాలకు ఐదు ఎకరాలు ఇవ్వడం జరిగిందనిసంబంధితరైతులుకలెక్టర్‌కు విన్నవించారు. సదరు భూములు ప్రభుత్వ రికార్డులలో ఆర్ హెచ్ (రికార్డ్‌హోల్డింగ్) నందు ఆయకట్టు బంజర భూమిగా ఉన్నదని, ఇది ప్రభుత్వ భూములని కలెక్టర్ తెలిపారు. భూములకు సంబంధించి హక్కుదారుల దగ్గర ఉన్న రికార్డులను, ఆధార్ కార్డును సంబంధిత తాసిల్దార్ కార్యాలయంలో ఇవ్వాలని వాటిని పరిశీలించి సంబంధీకులకు తగు న్యాయం జరిగే విధంగా చూస్తామని కలెక్టర్ తెలిపారు. అలాగే రెవెన్యూ ఆధీనంలో ఉన్న భూములన్నిటికీ రక్షణ కల్పించాలని తాసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఖాజాబీ, డిప్యూటీ తాసిల్దార్, వీఆర్వో పాల్గొన్నారు.



# బాధ్యతాయుతంగా పనిచేసేవారినే టిడిపి సంస్థాగత కమిటీలలో నియమించాలి

### వీరబల్లి మండల సర్వసభ్య సమావేశంలో రాజంపేట నియోజకవర్గ పరిశీలకులు చిట్టిబాబు





**వీరబల్లి ,మేజర్‌న్యూస్** : బాధ్యతాయుతంగా పనిచేసే వారికే తెలుగుదేశం పార్టీ సమస్తాగత కమిటీలలో స్థానం కల్పించాలని రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు చిట్టిబాబు పేర్కొన్నారు. వీరబల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని మండి ప్రాంగణంలో మంగళవారం ఏర్పాటు చేసిన టిడిపి సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడే పని చేసే వారికి తప్పనిసరిగా ప్రాధాన్యత లభిస్తుం దన్నారు. పనిచేసే ప్రతి టిడిపి కుటుంబ సభ్యులకు అధిష్టానం తగిన గుర్తింపు, గౌరవం ఇస్తుందన్నారు. నాయకుల చుట్టూ తిరిగే వారి కాకుండా ప్రజల మధ్య సేవలందించే వారికి భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలియజేశారు సమావేశంలో తెలుగు దేశంనాయకులు, కార్యకర్తలు అడిగిన పలు విషయాలకు ఆయన స్పష్టంగా సమాచారాన్ని తెలియజేశారు. అనంతరం ఎన్నికల మండల అబ్జర్వర్ బోనమల ఖాదర్ వలీ మాట్లాడుతూ కమిటీలను ఏర్పాటు చేసేందుకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందిం చాలన్నారు. అనంతరం మండల టిడిపి అధ్యక్షులు ఎం భానుగోపాల్ రాజు మాట్లాడుతూ నూతన కమిటీల నియామకంలో ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పరిశీలకులు సాయి, మండల ప్రధాన కార్యదర్శి టి సురేంద్ర, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేదల గుండెచప్పుడు స్వర్గీయ వైయస్సార్

### వైకాపా రాష్ట్ర మేధావుల సంఘం కార్యదర్శి దండు శేఖర్ రెడ్డి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మదనపల్లికి చెందిన వైయస్సార్సీపి రాష్ట్ర మేధావుల సంఘం కార్యదర్శి, యువనేత దండు శేఖర్ రెడ్డి ఘన నివాళు లర్పించారు.మంగళవారం స్వర్గీయ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా స్థానిక తట్టివారిపల్లిలోని వైయస్సార్ విగ్రహానికి దండు శేఖర్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా వైయస్సార్ చేసిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. 2004లో అధికారంలోకి వచ్చిన వైయస్ రాజ శేఖర్ రెడ్డి ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని స్వర్ణయుగంగా మార్చారని కొనియాడారు. రాష్ట్రంలోని ప్రతిరంగానికి మేలు చేసిన ఘనత వైయస్సార్‌కి దక్కుతుందని తెలిపారు.వైయస్సార్ కుమారుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి తన తండ్రి ఆశయా లను నెరవేర్చేలా వైసిపి పార్టీని స్థాపించడం జరిగిందన్నారు.అదే 2019 ఎన్నికల్లో 151 సీట్లతో వైసిపి అధికారంలోకి వచ్చి,ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసినట్లు తెలిపారు. ఐదేళ్లపాటు రాష్ట్ర ప్రజలకు తనతండ్రి అందించిన సుపరిపాలనను కొనసాగించినట్లు దండు శేఖర్ రెడ్డి తెలిపారు.ఎప్పుడు ఎన్నికలు జరిగినా మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి కావడం ఖాయమన్నారు.మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి బలోపేతానికి తాను కృషి చేస్తున్నట్లు దండు శేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

# ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

**ఓబులవారిపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్న ఓరంపాడు క్రాస్ రోడ్డు నందు వైయస్సార్ పార్టీ విగ్రహానికి మండల కన్వీనర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి మరియు రాయలసీమ జోనల్ బూత్ కమిటీ అధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తల్లెం భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి గతంలో ప్రవేశ పెట్టనని సంక్షేమ పథకాలు ప్రజలకు అందించి చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు రాజ శేఖరరెడ్డి చనిపోయిన ఆయన చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి మర్చిపోలేని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు టంగుటూరుకృష్ణారెడ్డి,ఉప ఎంపీపీ గూడూరు గౌరీ శంకర్రాజు, సర్పంచులు ఎన్.పి జైపాల్ రెడ్డి, మల్లెం ఈశ్వరయ్య , సుంకేసులరఫీ,మాజీసర్పంచ్ ముక్కా రమేష్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్ పార్టీ నాయకులు సిగమాల సతీష్ కుమార్ రెడ్డి, ఎంపీటీసీలు దుర్గాప్రసాద్, రమేష్ రాజు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల్లో అభిమానాన్ని సాధించిన ఉపాధ్యాయుడు రెడ్డన్న

### గ్రామస్తులు ఘనంగా సన్మానం



**సంబేపల్లి మేజర్ న్యూస్ :** సంబేపల్లి మండలం పెద్ద జంగంపల్లి గ్రామ ప్రజల్లో అభిమానాన్ని సాధించిన ఉపాధ్యాయుడు ఎం . రెడ్డన్న అని ఎంఈఓ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం చిన్నమండెం మండలం చిన్న నర్సుపల్లి పాఠశాలలోపనిచేస్తూ రిటైర్డ్ అయిన రెడ్డన్న దంపతులకు గ్రామస్తులు ఘన సన్మానం చేయడం సంతోషంగా ఉందన్నారు పాతికేళ్ల క్రితం జంగంపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిపోయిన ఆయనపై ఇప్పటికీ గ్రామస్తులకు ఉన్న అభిమానాన్ని చూస్తే సంతోషంగా ఉందన్నారు. రిటైర్డ్ అయిన సందర్భంగా మంగళవారం గ్రామంలో రెడ్డన్న దంపతులను బ్యాండ్ వాయిద్యాలతో టపాసులతో పూలు చెల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు పెద్ద జంగంపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన రెడ్డమ్మ ,సురేంద్ర రెడ్డి, ఉపాధ్యాయులను హైస్కూల్లో చక్రపాణి సమంత సేన్ చంద్రయ్య కవిత , తమ్మి మున్నీసా, ఉపాధ్యాయులకు శాలువా కప్పిపూలమాలతోఘనంగాసత్కారంచేశారు.గ్రామస్తులతో రిటైర్డ్ ఉపాధ్యాయుడు రెడ్డన్న కొన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ పలువురు వక్తలు మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు రెడ్డన్న, శివారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి వెంకటయ్య గ్రామ పెద్దలు చిన్న వీరస్వామిసహదేవడి వీరాస్వామి శివప్రసాద్ పలువురు యువత పాల్గొన్నారు.

# పిహెచ్‌సిలలోనే ప్రసవాలు జరగాలి

### ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ లోకవర్ధన్



**కలికిరి మేజర్ న్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాలు జరిగేలా వైద్యులు, సిబ్బంది పనిచేయాలని ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ లోకవర్ధన్ అన్నారు. మంగళవారం మండలం లోని మేడి కుర్తి పి. హెచ్.సి.లో నిర్వహిస్తున్న ఆశా డే ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న పి. హెచ్. సి లో ప్రతీ నెల ప్రసవాలు జరిగేలా ప్రణాళికలు చేసుకుని రెండో, మూడో కాన్పు కేసులనుపి.హెచ్.సిలోచేసేలా కృషి చేయాలని అన్నారు. రక్తహీనత, కుటుంబ నియంత్రణ, ఈ. ఆశ యాప్ లపై అజెండా ప్రకారం అవగాహన కల్పించి గత నెల ప్రగతిని ఆయన సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కావ్య గంధ,పర్యవేక్షకులు,సిహెచ్‌ఓలు, ఏఎన్ఎమ్‌లు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**కలికిరి మేజర్‌న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు కలికిరి మండలం కలికిరి ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించినారు. అనంతరం గవర్నమెంట్ హాస్పటల్ నందు రోగులకు పండ్లు పంచారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతల రమేష్ కుమార్ రెడ్డి, రత్న శేఖర్ రెడ్డి, ఎంపీపీ నూర్జహాన్, ఉమ్మడి జిల్లాల ఎస్సీ సెల్ కార్యదర్శి వి.హరి, మధు రెడ్డి, బాబు రెడ్డి, అనీఫ్, సర్పంచ్ గంగయ్య, రిజ్వాన్, బాలాజీ, ఫయాజ్ సహదేవ, హరి, ద్వారకనాథరెడ్డి, భాస్కర్ రెడ్డి మొదలగున వారు పాల్గొన్నారు.



## మౌలాలి జెండాను ఊరేగించిన నిర్వాహకులు



**పీలేరు మేజర్ న్యూస్** : పీలేరు పట్టణంలోని పెద్ద పీర్ల చావిడి వద్ద మొహరం సందర్భంగా పూలజెండాను మంగళవారం రాత్రి నిర్వాహకులు మేళతాళాలతో డప్పువాయిద్యాలుతో బాణాసంచాలతో పెద్దగా పెద్ద ఎత్తున ఊరేగింపు చేశారు. మొహరం అయిన రెండవ రోజు ఈకార్యక్రమం ప్రతి సంవత్సరం ఆనవాయితీ గా వస్తున్నది ఊరేగింపు అనంతరం ఆ జెండాను పక్కనే ఉన్న చింతమాను పైకొమ్మలకు పట్టణ ప్రజలందరికీ కనపడే విధంగా కట్టారు .ఈ కార్యక్రమం పెద్ద పీర్ల మోదిన్ భాష బుజ్జు, షాజహాన్ భాష ,పెద్ద పీర్ల నవ్ లాక్, కే .యస్. అహ్మద్ , పెద్ద పీర్ల షాకీర్ పెద్ద పీర్ల మస్తాన్, సయ్యద్ లతీఫ్, కేఎస్ గౌస్ మోదిన్, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం



రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి ఉమ్మడి రాష్ట్ర వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించు కుని స్థానిక జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు యలగచర్ల శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో యువకులు రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరంతో పాటు సంఘసేవ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు యూత్ లీడర్ యలగ చర్ల శివా ప్రసాద్రెడ్డి తెలిపారు. అత్యంత దానాల్లోకెల్లా రక్తదానం మిన్న అని రక్తదానాన్ని ఏర్పాటు చేసి ప్రాణాలను రక్షించేందుకు ఇది ఒక బృహత్తర కార్యక్రమమని శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు నియోజకవర్గ యువత అత్యంత ఉత్సాహంగా పాల్గొని రక్తదానాన్ని ఇవ్వడం ఎంతో సంతోషించదగ్గ విషయమని, ఈ సందర్భంగా వైయస్ శేఖర్ రెడ్డి జయంతి పురసరించుకొని, ఆయననుగుర్తుంచుకొనిమాజీముఖ్యమంత్రివైఎస్ జగన్మోహన్ రెడ్డి పై అభిమానంతో నిర్వహిస్తున్నానని యలగ చర్ల శివప్రసాద్ రెడ్డి గంటా ప్రదంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి,ఉప సర్పంచ్ తోట శివ సాయి జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ చంద్ర, కరిముల్లా, రవూఫ్, రమేష్ నాగేంద్ర , సర్పంచులు, ఎంపీటీసీ లు ,వైఎస్ఆర్సిపి యూత్ తదితరులు, కార్యకర్తలు తోపాటు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేద్దాం

మోడీ ప్రభుత్వ విధానాలను ప్రతికటిద్దాం



**ఒంటిమిట్ట ,మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట మండల కేంద్రంలో కడప జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమ్మె కరపత్రాలు ఆవిష్కరించిన జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కోనేటి నరసయ్య, కార్మిక సంఘం నాయకులు, ఎస్ నరసింహులు, ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ గతంలో ఉపాధి హామీ పనికి వారికి మంచి నీళ్లు, పనిముట్లు, సమ్మర్ అలివేన్స్, టెంటు, మజ్జిగ ఒరేయ్ ప్యాకెట్లు ఐదు కిలోమీటర్లు దాటితే రానుపాను చార్జీలు, ప్రతివారం పే స్లిప్పులు ఇచ్చేవారు. ఇప్పుడు అవన్నీ తీసేశారు అడిగితే ప్రతి దానికి పైనుంచి నిధులు రావడంలేదని అధికారులు చెబుతున్నారు అన్నారు. దేశ ఆర్థిక పరిస్థితి బాగుపడాలన్న గ్రామీణ పేదలకు జీవన ప్రమాణాలు మెరుగుపడాల న్నారు. ఏడాదికి 200 పని దినాలు రోజు కూలి600 ఇవ్వాలన్నారు చనిపోయిన వారికి ఐదులక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం భూ పంపిణీ అమలు చేయాలి ప్రభుత్వభూములు పట్ల రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగావ్యవహరిస్తు న్నారు. స్థానికేతరులు అనర్హులన్నారు. మండలంలో పేదల సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాల న్నారు ఆటో కార్మికుల పాల్గొన్నారు.

# వైఎస్సార్ జయంతి వేళ మదనపల్లెలో రక్తదాన శిబిరం

– వైకాపా యువజన విభాగం నియోజకవర్గం అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** స్వర్గీయ దివంగత వై.యస్. రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకొని స్థానిక మదనపల్లి సర్వజన ప్రభుత్వ బోధన ఆసుపత్రి రెడ్ క్రాస్ రక్తనిది కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది.మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డిఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి నందు ఆసుపత్రి రక్తనిధికేంద్రంలో జరిగినరక్తదాన కార్యక్రమానికి పెద్దఎత్తున హర్షవర్ధన్ రెడ్డి అభిమా నులు, యువజనులు హాజరై రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపిలో యువజన విభాగం అత్యంత ప్రాధాన్యత కలిగిందన్నారు.స్వర్గీయ దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా యువత పెద్దఎత్తున ముందుకు వచ్చి రక్తదానం చేయడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు.అదే స్ఫూర్తితో పార్టీ ఆశయాలను ప్రజలకు చేరువచేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు.అనంతరం మదనపల్లి నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దివంగత వైయస్సార్ ఆశయాలతో మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధినేత వై.యస్ జగన్మోహన్‌రెడ్డిఆదేశాలమేరకు యువజన విభాగం పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో ప్రజలకు అండగా ఉండటంలో ఎప్పుడు ముందుంటుందని ప్రకటించారు.పేదల పాలిట దేవుడు,జలయజ్ఞ స్ఫూర్తిప్రదాత,మహానేత 76వ జయంతిని పురస్కరించుకొని ఆయనకు సేవాకార్యక్రమాలతోనివాళిఅర్పిస్తునట్లుపేర్కొన్నారు.నియో జకవర్గంలో యువజనవిభాగానికి పూర్వ వైభవం తీసుకురావడంతో పాటు రానున్న ఎన్నికల్లో తిరిగి వైయస్సార్సీపీకి పట్టం కట్టే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ముందు ఉంటామని పేర్కొన్నారు. యువజన విభాగం నాయకులునర్రిబాబాయ్,విద్యార్థివిభాగం అధ్యక్షులు అశోక్ రాయల్,రాజు,శివ,మహేంద్ర,దినేష్,శశాంక్,పవన్,విష్ణు,షౌకత్, రా జు, షేక్ మహమ్మద్,రవి,సుధా,సునీల్,గిరీష్ రక్తదాతలు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమికి ముస్తాబయిన బాబా ఆలయం



**కలికిరి మేజర్ న్యూస్** : కలికిరి కాలేజ్ రోడ్డు నందు వెలసిన షిరిడి సాయిబాబా ఆలయలం గురుపౌర్ణమి వేడుకలకు ముస్తాబు చేశారు. గురువారం ఆషాడ శుద్ధ గురుపౌర్ణమి సందర్భంగా ఉదయం 04:00 గంటలకు కాకడ హారతి, 04:30 ని.లకు అభిషేకం, 05:30 నిమిషాలకు అలంకారం, అర్చన తీర్థ ప్రసాదములు నిర్వహిస్తున్నట్లు అర్చకులు సదాశివ తెలిపారు.అంతే కాకు ండా మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్న హారతి మరియు అన్నదానము, సాయంత్రం 6 గంటలకు సంధ్య హారతి మరియు తీర్థ ప్రసాదములుఅందించనున్నట్లుఆయన తెలి పారు.చివరగా రాత్రి 9 గంటలకు హోమ గుండం పై కర్పూర అఖండ జ్యోతి వెలిగిస్తా రనిఆయనతెలిపారు.కార్యక్రమం లో భక్తా దులు అందరూ పాల్గొని, స్వామివారి కృపకు పాత్రులుకావాలనిఆయన కోరుకున్నారు.

# మైనార్టీల అభ్యున్నతికి మాజీ సీఎం వైఎస్సార్ కృషి అమోఘం

– కాంగ్రెస్ పార్టీ మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే.బాషా



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మైనార్టీలకు దివంగత వైయస్ఆర్ చేసిన మేలు ఎన్నటికీ మరువలేమని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే. బాషా అన్నారు.మంగళవారం స్వర్గీయ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకుని నివాళు లర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.కె.బాషా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో వైయస్సార్ ఆశయాలు ఎప్పటికి సజీవంగానే ఉంటాయని పేర్కొన్నారు.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మైనార్టీ విద్యార్థులకు నాలుగు శాతం రిజర్వేషన్లతో ఎన్నో కుటుంబాలు లబ్ధిపొందాయని గుర్తు చేశారు.ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నమహానాయకుడుస్వర్గీయ వైయ స్సార్ అని గుర్తుచేశారు.ప్రజలు మరువని మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు.రాజశేఖర్ రెడ్డి బౌతిక ంగా దూరమైన ఇప్పటికి ఆయన చేసిన మేలును ప్రజలుగుర్తుపెట్టుకున్నారంటే ఆయన పాలనే అందుకు నిదర్శనమన్నారు. తండ్రి ఆశయాల ను అందిపుచ్చుకున్న తనయ షర్మిళమ్మ కాంగ్రెస్ పార్టీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పునఃనిర్మాణం చేసే పనిలో నిమగ్నమై బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టారని తెలిపారు.మైనార్టీల పక్షపాతిగా వైయస్సార్ ఆశయాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.కాంగ్రెస్ పార్టీ మాత్రమే పేదల సంక్షేమానికి,మైనార్టీల అభివృద్ధికి కృషి చేసిందని,కట్టుబడి ఉంటుందన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి : కార్మిక సంఘాలు

**రాజంపేట, మేజర్‌న్యూస్:** కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం చేపట్టబోవు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సికిందర్, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈ.శ్రీహరి పిలుపునిచ్చారు. సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాజంపేటలో మంగళవారం కార్మికులతో కలిసి ద్విచక్ర వాహనాలతో ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ పురపాలక కార్యా లయం నుంచి మొదలై పాత బస్టాండు మీదుగా ఆర్ అండ్ బి అతిథి గృహం వరకు చేపట్టారు. ఈ సందర్భంగా రవికుమార్, సికిందర్, శ్రీహరి మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ 35 వేలు అమలు చేయాలని, పని గంటలు తగ్గించాలని, లేబర్ కోట్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి.వి రమణ, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ నాయకురాలు ఈశ్వరమ్మ, అమరావతి, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి నగేష్, మునిసిపల్ కార్మికులు ప్రసాద్, ఎం.రమణ, మధు తదితరులు పాల్గొన్నారు.

